## విలేఖరులు కావలెను

ప్రజాపక్షమే లక్ష్యంగా సీనియర్ జర్నలిస్టు మేడే శాంతికుమార్ సారధ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వెలువడుతున్న ధర్మఘంట తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, మండల విలేఖరులు కావలెను. ఆసక్తి గల వారు తమ బయోడేటాను ఈక్రింది చిరునామాకు పంపించగలరు..

స్ఫూర్తి పబ్లికేషన్స్, నెం: 7-8-94/2, శ్రీనగర్ కాలనీ,
పానగల్ రోడ్డు, నల్లగొండ-508001. ఫోన్ నెం: 9885826108.
E-mail: shanthimama@gmail.com

ప్రజల కోసం - ప్రకృతి కోసం - సామాన్యుని గొంతుగా - సామాజిక సమరంగా స్ఫూర్తి పబ్లికేషన్స్ వారి

# ధర్మఘంట

తెలుగు జాతీయ దిన పత్రిక

TELTEL/2012/47103

సంపుటి : 12 సంచిక :89 నల్గొండ ఆదివారం 22-06-2025 ఎడిటర్ : మేడే శాంతికుమార్ పేజీలు : 4 వెల : రూ.1/-

## ఇజ్రాయెల్- ఇరాన్ ఉద్రిక్తతపై స్పందించిన సోనియా గాంధీ..



న్యూఢిల్లీ,ఇరాన్ – ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ స్పందించారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని ఆమె ఖండించారు.మోడీ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్, ఇరాన్ విషయంలో భారత్ మౌనం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇది గొంతు కోల్పోవడం కాదు.. విలువల సర్పణ" అని ఆమె పేర్కొన్నారు. భారత్ చారిత్రక నైతిక స్థైర్యాన్ని కోల్పోయిందని.. మానవ హక్కుల ఉల్లంఘనలపై మౌనం బాధాకరమన్నారు. అంతర్జాతీయ మానవతా బాధ్యతను గుర్తు చేశారు. ఈ మేరకు సోనియా గాంధీ ఓ వ్యాసం రాశారు. దాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో పంచుకున్నారు. ఇరాన్ భారతదేశానికి మిత్ర దేశమని, ఇరు దేశాల మధ్య సంబంధాలు ఎల్లప్పుడూ బాగానే ఉన్నాయని సోనియా గాంధీ ఆ వ్యాసంలో పేర్కొన్నారు. ఇరాన్- భారత్ మధ్య స్నేహానికి ఉదాహరణగా.. 1994 నాటి జమ్మూ కశ్మీర్ సమస్యను గుర్తు చేశారు. 1994లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్‌లో కశ్మీర్ అంశంపై భారతదేశాన్ని విమర్శించే తీర్మానాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ తీర్మానాన్ని నిరోధించడంలో ఇరాన్ సహాయపడిందన్నారు.గత కొన్ని దశాబ్దాలుగా భారత్-ఇజ్రాయెల్ మధ్య వ్యూహాత్మక సంబంధాలు బలపడుతున్నాయని సోనియా గాంధీ పేర్కొన్నారు. ఈ ప్రత్యేక పరిస్థితిలో.. శాంతి, సంభాషణల వారధిగా మారడానికి భారతదేశానికి దౌత్య శక్తి, నైతిక బాధ్యత ఉందని ఆమె అన్నారు. ఇది కేవలం ఒక వియుక్త సూత్రం కాదని, పశ్చిమాసియా దేశాలలో నివసిస్తున్న.. పౌరులందరి భద్రతకు సంబంధించిన విషయం అని స్పష్టం చేశారు. వారి భద్రతను తీవ్రంగా పరిగణించి, ప్రభుత్వం విదేశీ దౌత్యంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని కోరారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ పై హమాస్ జరిపిన దాడిని సోనియా గాంధీ ఖండించారు. హమాస్ పై ఇజ్రాయెల్ జరిపిన ప్రతీకారం.. భయంకరమైనదిగా, అసమానమైనదిగా అభివర్ణించారు. ఈ దాడిలో ఎన్నో ఇళ్ళు, కుటుంబాలు, ఆసుపత్రులు నాశనమయ్యాయని.. 55,000 మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇంత భయంకరమైన దాడిని చూసి కూడా భారత్ మౌనంగా ఉండట కూడదన్నారు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంలో భారత్ కల్పించుకోకపోవడాన్ని ఆమె విలువ లొంగుబాటుగా ఉన్నదని విమర్శించారు. ఈ విషయంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, అందుబాటులో ఉన్న అన్ని దౌత్య మార్గాలను అనుసరించాలని ఆమె సూచించారు.

## చిల్లర మాటలకు చిరునామా రేవంత్ రెడ్డి..



హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి చిల్లర మాటలకు చిరునామామా మారారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ నేతలపై నరనరాన విషం నింపుకుని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు.మోదీని నొప్పించకుండా.. చంద్రబాబును మెప్పించాలి అనే ధోరణితో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. మిడిమిడి జ్ఞానంతో మిడతలా ఎగిసిపడుతున్నాడు. తెలంగాణకు శాపంగా మారాడు రేవంత్ రెడ్డి. తెలంగాణ ప్రజల గురించి రేవంత్ రెడ్డికి పట్టదా..? చంద్రబాబుకు రేవంత్ రుణపడి ఉండాలి తప్పు లేదు. కొడంగల్‌లోనో, నీ ఫార్మ్ హౌజ్‌లో చంద్రబాబు గుడి కట్టుకో తప్పులేదు. చంద్రబాబు గురించి గోదావరి ,కృష్ణా జలాలను ఫణంగా పెడితే మాత్రం రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెడుదాం జాగ్రత్త అని దాసోజు శ్రవణ్ హెచ్చరించారు.బుద్ధి జ్ఞానం లేకే రేవంత్ రెడ్డి కేసీఆర్‌కు నీళ్ల పట్ల చిత్తశుద్ధి లేదంటున్నాడు. కేసీఆర్‌కు నీళ్లపై శ్రద్ధ లేకుంటే తెలంగాణ ఇంత సస్య శ్యామలం అయ్యేదా..? కేసీఆర్ హయంలో తెలంగాణలోని 86 శాతం సాగు యోగ్యమైన భూమిగా మారింది. రేవంత్ హయంలో 2 శాతం తగ్గింది. కేసీఆర్ గోదావరి జలాలను వాడుకుని తెలంగాణను సస్యశ్యామలం చేశాక రాయలసీమకు నీళ్లివ్వాలి అన్నాడు. ఇందులో తప్పు ఏం ఉంది..? అపెక్స్ కౌన్సిల్‌లో కేసీఆర్ చేసిన వాదనలు రేవంత్ రెడ్డి తప్పుగా ప్రచారం చేస్తున్నారు. ఎజెండా నెంబర్ 5ను ఉద్దేశపూర్వకంగా రేవంత్ విస్మరించి ఎజెండా 1 గురించి మాట్లాడుతున్నారు. తెలంగాణ అనుమతి లేకుండా ఏపీలో గోదావరి ప్రాజెక్టులకి అంగీకరించమని కేసీఆర్ స్పష్టం చేశారు. 2020 అక్టోబర్ 2న అప్పటి జలవనరుల శాఖ మంత్రి గజేంద్ర షెకావత్ కు రాసిన లేఖలో సముద్రం లో కలుస్తున్న 3 వేల టీఎంసీ ల్లో 1950 టీఎంసీలు తెలంగాణ కు కేటాయించాలని కేసీఆర్ కోరారు. గోదావరి లో హక్కుగా ఉన్న 968 టీఎంసీలకు తోడు 1950 టీఎంసీలు కావాలని అంటే దాదాపు 3 వేల టీఎంసీలు కావాలని కోరారు. వెయ్యి టీఎంసీలు చాలు అంటున్న రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి కాదా..? నీ తాత జాగీరా రేవంత్ రెడ్డి వెయ్యి టీఎంసీలు చాలు అనడానికి. చంద్రబాబును అడుక్కుంటావా..? అని దాసోజు శ్రవణ్ నిలదీశారు. 2023లో హరీష్ రావు కేంద్రానికి రాసిన లేఖను కళ్లు పెద్దవి చేసుకుని చూడు రేవంత్ రెడ్డి వాస్తవాలు తెలుస్తాయి. 2017 జూన్ 26న కృష్ణా జలాల్లో వాటా కోసం మరో లేఖ కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం రాసింది. 299 టీఎంసీలు తాత్కాలిక అవగాహన మాత్రమే.. ఫైనల్ అగ్రిమెంట్ కాదు. ఇది రేవంత్‌కు కూడా తెలుసు. సెక్షన్ 3 ప్రకారం కృష్ణా ట్రిబ్యునల్‌లో వాదన జరగాలని 32 సార్లు లేఖలు రాసి కేసీఆర్ చివరకు విజయం సాధించారు అని శ్రవణ్ గుర్తు చేశారు.బాడీ షేమింగ్ గురించి సీఎం హోదాలో ఉండి మాట్లాడొచ్చా..? వేరే దేశంలో అయితే కేసు పెట్టేవారు. హరీష్ రావు పొడుగ్గా ఉంటే నీకు వచ్చిన నష్టం ఏమిటి..? నువ్వు పొట్టిగా ఉండి సీఎం కాలేదా..? దమ్ముంటే రేవంత్ రెడ్డి హరీష్ రావుతో చర్చకు రావాలి. హరీష్ రావు ఒక్కరే చర్చకు వస్తారు. మేము ఒప్పిస్తాం. రేవంత్ రెడ్డి ఎంతమందినైనా చర్చకు తీసుకురా..? ఎవరికెంత జ్ఞానం ఉందో తేల్చేద్దాం. ఏ విషయం తెలియని రేవంత్ రెడ్డి ఇకనైనా తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. 18 నెలల్లో రేవంత్ రెడ్డి ఏదైనా మంచి పని చేశారని నిరూపిస్తే నేను గుండు కొట్టించుకుంటా. అందాల పోటీలతో రాష్ట్రాన్ని అభాసు పాలు చేశాడు అని దాసోజు శ్రవణ్ ధ్వజమెత్తారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పొంగులేటి



పినపాక : భద్రాద్రి జిల్లా పినపాక నియోజకవర్గం పరిధి ఆళ్లపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , మహబూబాద్ పార్లమెంటు సభ్యులు పోరికం బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా శనివారం కస్తూర్బా బాలికల పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభోత్సవం, ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ, లబ్ధిదారులకు అధికార ధ్రువపత్రాలు అందజేసి, మండల సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు.తొలుత పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభంతో పాటు పలు కార్యక్రమాలు చేసిన మంత్రి పొంగులేటి, ఎంపీ బలరాం నాయక్,ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటన దిగ్విజయంగా ముగించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, విఓ రాహుల్, సీఈవో నాగలక్ష్మి, డీఆర్డిఏ ఏఈ రవి, మండల ఎంపీడీవో ధీరావత్ శ్రీను, ఏఐసీసీ నెంబర్, బూర్గంపాడు మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ, మండల ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామనరసయ్య, కాంగ్రెస్ కో ప్రచార కమిటీ సభ్యులు వాసం శ్రీకాంత్, మండల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, వార్డు సభ్యులు, యువత, తదితరులు పాల్గొన్నారు. ప ర్యటనలు ఇలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా డిఎస్పి చంద్ర బాను,సీఐ సురేష్, ఎస్ఐ సోమేశ్వర్, పోలీస్ సిబ్బంది గట్టు బందోబస్తు నిర్వహించారు.

## మధ్యప్రదేశ్ సీఎం ప్లాన్ వర్కౌట్ అవుతుందా?



భోపాల్: మధ్యప్రదేశ్‌లో ప్రతి ఏడాది పాము కాటుకు చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. పాము కాటు వల్ల మృతిచెందిన వారికి నష్టపరిహారం ఇవ్వడం కూడా ప్రభుత్వానికి భారంగానే మారింది. దీంట్లో స్కాములు కూడా జరుగుతున్నాయి. అటవీ ప్రాంతం ఎక్కువ కావడంతో అక్కడ మరణాలు అధిక సంఖ్యలో చోటుచేసుకుంటున్నాయి. అయితే పాము కాటు మృతుల సంఖ్యను తగ్గించేందుకు మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఓ ప్లాన్ వేశారు. కింగ్ కోబ్రాలను మధ్యప్రదేశ్‌లో పెంచాలని ఆయన భావించారు. ఆ కోబ్రాలు ఉంటే.. చిన్న విషనాగులు పారిపోతాయని ఆయన ప్లాన్ వేశారు. దీనిలో భాగంగా కర్నాటకలోని మంగళూరు జూ నుంచి కొన్ని రోజుల క్రితం ఓ కింగ్ కోబ్రాను పట్టుకువచ్చారు. దాన్ని భోపాల్ జూలో ఉంచారు. కానీ జూన్ 18వ తేదీన అది ఎన్‌క్లోజర్‌లోనే చనిపోయింది. కర్నాటక జూకు టైగర్‌ను ఇచ్చి.. అక్కడ నుంచి తెచ్చిన కింగ్ కోబ్రా చావడంతో మధ్యప్రదేశ్ ప్లాన్ కాస్త వికటించినట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో ఎన్ని విష సర్పాలు ఉన్నాయో లెక్కించాలని కూడా మధ్యప్రదేశ్ సీఎం ఆదేశించారు. కానీ వాస్తవానికి ఇది కుదిరే విషయం కాదు. పాముల్ని లెక్కించే విధానం ఇప్పటి వరకు లేదు. గతంలో ఎవరూ చేయలేదు కూడా. ఒకవేళ కింగ్ కోబ్రాలు మధ్యప్రదేశ్‌లో బ్రతకగలిగితే, వాటి వల్ల చిన్న విషసర్పాలు దూరం అయ్యే అవకాశం ఉందని ప్రభుత్వం ప్లాన్ వేసింది. చిన్న పాములను కింగ్ కోబ్రా తీనేస్తే కొంత వరకైనా పాము కాటు సమస్యల నుంచి బయటపడే అవకాశం ఉంటుందని ప్రభుత్వం ఆలోచించింది. కింగ్ కోబ్రా జాతికి చెందిన ఓ సర్పం కొన్నేళ్ల క్రితం చత్తీస్‌ఘడ్‌లోని కోర్బాలో కనిపించింది. దీంతో మధ్యప్రదేశ్‌లోని సత్‌పురా, సంజయ్ దుబ్రి టైగర్ రిజర్వ్ ఫారెస్టులోనూ ఆ సర్పాలు జీవించే అవకాశం ఉన్నట్లు అంచనా వేశారు. ఆ ఉద్దేశంతోనే కర్నాటక నుంచి కింగ్ కోబ్రాను తెచ్చి.. మధ్యప్రదేశ్‌లో పెంచి పోషించాలనుకున్నారు. భోపాల్‌లోని వేడి వాతావరణాన్ని తట్టుకోలేక కింగ్ కోబ్రా ఎన్‌క్లోజర్‌లోనే ప్రాణాలు వదిలింది.పశ్చిమ కనుమల్లో జీవించే కింగ్ కోబ్రా సర్పాలు.. సెంట్రల్ ఇండియా వాతావరణాన్ని తట్టుకోవడం కష్టమే అని వైల్డ్ లైఫ్ నిపుణలు చెబుతున్నారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ స్వంత జిల్లా దిండోరిలో ప్రతి ఏడాది 200 మంది పాము కాటుతో మృతిచెందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆ సమస్యను పరిష్కరించేందుకు ఆయన కింగ్ కోబ్రాలను వదలాలని భావిస్తున్నారు. కింగ్ కోబ్రాలు రంగంలోకి దిగితే, అది పాముల్ని తరిమేస్తుంది. రంధ్రాల్లోకి వెళ్లి మరీ వెంటాడుతుంది. కానీ మధ్యప్రదేశ్ వాతావరణం కోబ్రాలకు అనుకూలంగా లేదు. ఒకవేళ బ్రీడింగ్ చేసి వాటిని పెంచినా.. అవి బ్రతకడం కష్టమే అని నిపుణులు చెబుతున్నారు.

## బ్లాక్‌మెయిల్ చేసినందుకే కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేశారు



హైదరాబాద్: హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు ఖండిస్తున్నందుకు సిగ్గుండాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. పైసల దందాలో కౌశిక్‌రెడ్డి అరెస్ట్ అయ్యారని ఎద్దేవా చేశారు. కేటీఆర్, హరీష్‌రావు ఒక్క దొంగకి సపోర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై కౌశిక్‌రెడ్డి ఏమైనా ఉద్యమం చేశారా అని ప్రశ్నించారు. పైసల కోసం క్రషర్ వాళ్లని బ్లాక్‌మెయిల్ చేసినందుకు కౌశిక్‌రెడ్డిని తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారని చెప్పారు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్.కౌశిక్‌రెడ్డిది బ్లాక్‌మెయిల్ చరిత్ర అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆరోపించారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగుల నుంచి కౌశిక్‌రెడ్డి చాలా పైసలు తీసుకున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ దొంగలను బయట దేశాలకు పంపించినట్లుగా కౌశిక్‌రెడ్డిని కూడా దేశం దాటించాలని చూశారని ఆరోపించారు. ఇవాళ(శనివారం) గాంధీభవన్‌లో బల్మూరి వెంకట్ మీడియాతో మాట్లాడారు. తమ ఎమ్మెల్యే బ్లాక్ మెయిలర్ అని హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు బాధ పడుతున్నారని చెప్పారు. కౌశిక్‌రెడ్డిని గెలిపించినందుకు చాలా బాధపడుతున్నారని పేర్కొన్నారు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్.కేటీఆర్,హరీష్‌రావులు దొంగలకు సపోర్ట్ చేయొద్దని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హితవు పలికారు. మీరు చేసిన దొంగతనాలు బయట పడతాయని బావ బామ్మర్దులు బనకచర్ల విషయంలో ముందుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బనకచర్ల విషయంలో జగన్‌తో లోపాయికారి ఒప్పందాలు చేసుకుంది మీరు కాదా అని ప్రశ్నించారు. బావ బామ్మర్దులకు దమ్ము ధైర్యం ఉంటే బనకచర్ల విషయంలో ప్రమాణం చేయాలని బల్మూరి వెంకట్ సవాల్ విసిరారు. వాసాలమర్రిలో ఆగమ్మకు ఇల్లు ఇస్తామని మాజీ సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని.. ఆ హామీ ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. కేసీఆర్ పేపర్ టైగర్ అని ఎద్దేవా చేశారు. ఆగమ్మకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రజలను మోసం చేసిన చరిత్ర కౌశిక్ రెడ్డిదని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వివిమర్శించారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్‌పై కేటీఆర్ కీలక కామెంట్స్..



హైదరాబాద్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వరంగల్ సుబెదారి పోలీసులు శంషాబాద్ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. అరెస్టు సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. అక్రమ మైనింగ్ చేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ప్రశ్నిస్తే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క నామీద అక్రమ కేసులు బనాయిస్తున్నారని, కేసులకు భయపడే వాడినికాదు.. ఎన్ని కేసులు పెట్టిన ప్రజల కోసం పోరాడుతూనే ఉంటానని కౌశిక్ రెడ్డి అన్నారు. అయితే.. కౌశిక్ రెడ్డి అరెస్టు పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు.కేటీఆర్ లండన్ పర్యటనలో ఉన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు విషయం తెలుసుకున్న కేటీఆర్.. అరెస్టును తీవ్రంగా ఖండించారు. సోషల్ మీడియా ద్వారా కౌశిక్ రెడ్డి అరెస్టుపై కేటీఆర్ స్పందించారు. శంషాబాద్ విమానాశ్రయంలో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. సీఎం రేవంత్ నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.ముఖ్యమంత్రి అక్రమాలను, మంత్రుల అవినీతిని, కాంగ్రెస్ నేతల దుర్మార్గాలను అడుగడుగునా కౌశిక్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు కాబట్టే ఆయనపై కక్షకట్టి అక్రమ కేసులు బనాయిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాదిన్నరకాలంగా కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు చేస్తున్న అన్యాయాలపై నిలదీస్తున్న కౌశిక్ రెడ్డిని తప్పుడు కేసులతో ఇబ్బందిపెట్టే కుట్ర అనేక నెలల నుంచి కొనసాగుతూనే ఉందని అన్నారు. ఇలాంటి చిల్లర చేష్టలు, పనికిరాని కేసులు బీఆర్ఎస్ నేతల సంకల్పాన్ని, మనోధైర్యాన్ని ఎప్పటికీ దెబ్బతీయలేవని కేటీఆర్ పేర్కొన్నారు.ఇందిరమ్మ రాజ్యమని చెప్పుకునే రేవంత్ ఎమర్జెన్సీని తలపించేలా ప్రశ్నించే గొంతులపై అణచివేత చర్యలతో ప్రజాక్షేత్రంలో అబాసపాలవుతున్నాడు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేని తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే రేవంత్ ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నాడు. అసమర్ధ ముఖ్యమంత్రి ఆదేశాలతో అరెస్టు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలి. మాకు గౌరవ న్యాయస్థానాలపై సంపూర్ణ నమ్మకం ఉంది. మాపై, మా నేతలపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా అవి కోర్టులో నిలబడే అవకాశమే లేదు. ఎన్ని వందల తప్పుడు కేసులు పెట్టినా రేవంత్ నియంత పాలనపై, బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుంది.

## స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ : కేటీఆర్



హైదరాబాద్ : స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో తెలియడానికి తెలంగాణనే నిదర్శనం అని అన్నారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో తెలంగాణ విజయగాథను కేటీఆర్ వినిపించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటం 2014లో తెలంగాణ ఏర్పడింది. స్వతంత్ర భారతంలో అద్భుతమైన ఆర్థిక ప్రగతి, ప్రగతిని చూపించిన రాష్ట్రం తెలంగాణ. అహింసాయుతంగా జరిగిన ఒక మహా అద్భుత పోరాటం తెలంగాణ ఉద్యమం. తెలంగాణ విజయాన్ని కేవలం అంకెలతో మాత్రమే చెప్పుకుంటే సరిపోదు. ఆత్మగౌరవం, పట్టుదలకు ప్రతిరూపంగా చెప్పుకోవడంతో పాటు లక్షలాది మంది భారతీయులకు భవిష్యత్తుపై భరోసా ఇచ్చిన విజయగాథ లాగా తెలంగాణను చూడాలి. సబ్బండ వర్ణాల భాగస్వామ్యంతో సాధించిన సమ్మిళిత వృద్ధిలాగా తెలంగాణ విజయాన్ని చెప్పుకోవచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు.

### టెక్ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లో..

ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. 2015 నుంచి 2019 మధ్య కాలంలో కేవలం నాలుగు సంవత్సరాల స్వల్ప కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశాము. అమెరికా అవతల హైదరాబాద్ లోనే అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ-హబ్ హైదరాబాద్‌లో ఉంది.

ధర్మఘంట



## సంపాదకీయం

**ఆదివారం 22-06-2025**

# ఇదెక్కడి దౌత్యనీతి?!

దేన్నయినా ఒకటికి పదిసార్లు చెబితే అది నిజమై కూర్చుంటుందని, ప్రపంచం దాన్ని మాత్రమే విశ్వసిస్తుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టిగా నమ్ముతున్నట్టున్నారు. పాకిస్తాన్ ఉగ్ర ఎత్తుగడను తిప్పికొట్టడానికి మన దేశం 'ఆపరేషన్ సిందూర్'తో అక్కడి ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దాడులు నిర్వహించింది. దానికి ప్రతిగా భారత్‌పై పాక్ సైన్యం చేసిన దాడుల్ని తిప్పి కొట్టడంతోపాటు పాకిస్తాన్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేసింది. గత నెల 6న మొదలై 9వరకూ సాగిన ఈ ఘర్షణలు... ఇరుపక్షాలూ 11న కాల్పుల విరమణ ప్రకటించటంతో ముగిశాయి. కానీ ట్రంప్ వేరే పనిలేనట్టు ఆనాటి నుంచీ 'కాల్పుల విరమణ' తన ఘనతేనంటూ చెప్పుకు తిరుగు తున్నారు. అక్కడితో ఆగలేదు. సంధి కుదుర్చుకోనట్టయితే వాణిజ్య ఒప్పందం ఉండబోదని భారత్‌ను హెచ్చరించాకే ఇది సాధ్యమైందని చెబుతున్నారు. మన దేశం దాన్ని ఖండించినప్పుడు 'అవును... నిజమే. వారిద్దరూ మాట్లాడుకొని సంధి కుదుర్చుకున్నారు. ఇందులో మాపాత్ర లేద'ని నాలుక మడతేస్తుంటారు. మళ్లీ నాలుగు రోజులు గడిచేసరికల్లా పాత పాటే అందుకుంటారు. భారత్, పాకిస్తాన్‌లు కాల్పుల విరమణ ప్రకటించటానికి కొన్ని గంటల ముందు ట్రంప్ ఆ సంగతి వెల్లడించటమైతే వాస్తవం. ప్రకటించటంలో రెండు దేశాలూ కొంత వ్యవధి తీసుకోవటాన్ని ఆసరా చేసుకున్న ట్రంప్ దాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. తాజాగా బుధవారం మరోసారి ఆ పనే చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 35 నిమిషాలసేపు ఆయనతో ఫోన్‌లో సంభాషించారు. 'కాల్పుల విరమణ ప్రతిపాదన ఏ దశలోనూ మీ నుంచి రాలేదు. అలాగే వాణిజ్య ఒప్పందం గురించి ఇంతవరకూ మీ దేశంతో చర్చించలేదు' అని వివరణనిచ్చారు. అక్కడితో అయిందనుకుంటే... మరికొన్ని గంటలు గడిచాక మరోసారి ట్రంప్ పాత పాటే వినిపించారు. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న భీకర యుద్ధాన్ని ఆపటానికి ప్రయత్నించి ఆయన అభాసుపాలయ్యారు. అక్కడ యథావిధిగా పోరు సాగుతోంది. గాజాలో ఇప్పటికి 56,000 మంది పౌరుల్ని ఊచకోత కోసిన ఇజ్రాయెల్‌పై చర్యకు అడ్డుపడటమే కాదు... వారంరోజుల క్రితం దాన్ని ఉసిగొల్పి ఇరాన్‌పై దాడులు చేయించారు. ప్రతి దాడులు చేస్తున్న ఇరాన్‌ను బెదిరిస్తున్నారు. పైగా ఆ దేశంపై సైనిక దాడికి పథక రచన చేస్తున్నారు. పశ్చిమాసియా ఊబిలోకి దేశాన్ని దించవద్దంటూ స్వదేశంలో, స్వపక్షంలో అనేకులు హెచ్చరిస్తున్నా ట్రంప్‌కు పట్టడం లేదు. ఇలాంటి వ్యక్తి భారత్, పాకిస్తాన్‌ల మధ్య సంధి కుదిర్చానని ఎలా చెప్పుకుంటారో అనూహ్యం. కశ్మీర్ సమస్యపై గానీ, భారత్-పాక్‌ల మధ్య ఉన్న ఇతరేతర సమస్యలపై గానీ మూడో పక్షం జోక్యాన్ని అంగీకరించ బోమని దశాబ్దాలుగా భారత్ చెబుతూనే ఉంది. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఈ వైఖరే కొనసాగుతోంది. తాజాగా మోదీ ప్రభుత్వం దీన్ని మరికాస్త సవరించింది. మూడో పక్షం జోక్యాన్ని ఒప్పుకోబోమని చెబుతూనే ముమ్మందు పాకిస్తాన్‌తో చర్చలంటూ జరిగితే ఆక్రమిత కశ్మీర్(పీఓకే) పైనా, ఉగ్రవాదుల అప్పగింత పైనా మాత్రమేనని స్పష్టం చేసింది. ట్రంప్‌తో సంభాషించినప్పుడు పెహల్‌గామ్ ఉగ్రదాడి, ఆ తర్వాత జరిగిన 'ఆపరేషన్ సిందూర్' మొదలుకొని అన్ని విషయాలూ మోదీ పూసగుచ్చినట్టు చెప్పారని, ఇక నుంచి ఉగ్రదాడిని పరోక్ష యుద్ధంగా పరిగణించదల్చుకోలే దని, దాన్ని యుద్ధంగానే చూస్తామన్నారని మన విదేశాంగ కార్యదర్శి మిస్రీ తెలియజేశారు. జిత్తులమారితనం దౌత్యం అనిపించుకోదు. స్పష్టంగా, పారదర్శకంగా, అరమరికలు లేకుండా వ్యవహరించినప్పుడే ఎంతటి సంక్లిష్ట సమస్యయినా దారికొస్తుంది. దౌత్యం విజయవంతమవుతుంది. బెదిరింపులకు దిగటం, బెదిరించానని గొప్పలుపోవటం దౌత్యమెలా అవుతుంది? తన వ్యాపారాన్ని విస్తరించుకోవటానికీ, ప్రత్యర్థులపై పైచేయి సాధించటానికీ పూర్వాశ్రమంలో నేర్చు కున్న కళలన్నీ ట్రంప్ వైట్‌హౌస్‌లో ప్రదర్శిస్తున్నట్టు కనబడుతోంది. దీన్ని వదిలించుకోనట్టయితే నవ్వులపాలవుతానన్న ఆలోచన ఆయనకు స్ఫురిస్తున్నట్టు లేదు. ఉగ్రవాదులకు పాక్ సైన్యం ఊత మిస్తున్న వైనం స్పష్టంగా కనబడుతున్నా ఆ దేశ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు బుధవారం విందుకు ఆహ్వానించారు. అది ఆయన ఇష్టం. కానీ అదే రోజు మోదీ అక్కడుండాలని కోరుకోవటం, వేరే దేశాల పర్యటన రద్దుచేసుకుని వాషింగ్టన్ రమ్మనటం హుందాతనం అనిపించుకుంటుందా? పర స్పరం కత్తులు దూసుకుంటున్న వైరిపక్షాలను ఒకేసారి పిలవటం తెలివితక్కువతనం అనుకోవాలా? అతి తెలివి అనుకోవాలా? ఒకపక్క కశ్మీర్ సమస్యను అంతర్జాతీయం చేయటం సమ్మతం కాదని మన దేశం పదే పదే చెబుతున్నా ఈ మూర?త్వం దేనికి? రేపో మాపో ఇరాన్‌పై తాము దండెత్తితే రీఫ్యూయలింగ్ కోసం పాకిస్తాన్ అవసరపడుతుంది. అందుకోసం ఆ దేశాన్ని దువ్వుతూ మనల్ని ఉద్ధరించటానికి కంకణం కట్టుకున్నట్టు ఈ కపటనాటకం ఎందుకు? జీ7 శిఖరాగ్ర సదస్సు నుంచి హడావిడిగా నిష్క్రమించనట్టయితే, అక్కడ మోదీ ప్రసంగాన్ని నేరుగా విన్నట్టయితే ట్రంప్‌కు విషయం కాస్తయినా అర్థమయ్యేది. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమా ణాలు పాటిస్తున్న పాశ్చాత్య దేశాలను మోదీ నిశితంగా విమర్శించారు. సొంత కారణాలతో కొన్ని దేశాలపై ఆంక్షలు పెడుతూ, ఉగ్రవాదుల్ని ఉసిగొల్పే దేశాలను మాత్రం నెత్తిన పెట్టుకుంటున్నారని మోదీ చెప్పారు. అయినా ట్రంప్ ధోరణి మారలేదు. ఈ పరిస్థితుల్లో ఇరాన్‌తో సహా అన్ని అంతర్జాతీయ అంశాల్లోనూ స్వతంత్ర విధానం పాటించటమే మనకు శ్రేయస్కరం. ద్వంద్వ నీతిని అనుసరించేవారికి తమ స్థానం ఏమిటో చెప్పనట్టయితే మనమే నష్టపోతాం.

# జగన్ ఏమి చెప్పాలనుకుంటున్నారు?



అమరావతి,వైసీపీ అధినేత జగన్ పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని రెంటపాళ్లకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ పర్యటన సంద ర్భంగా వైసీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, ఆ ఫ్లెక్సీల్లో రాసిన డైలాగులపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్న సంగతి తెలిసిందే. ప్రజాస్వామ్య ంలో ఇలాం టివాటికి చోటు లేదనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఈ సమయంలో జగన్ స్పందించారు. అవును... "2029లో వైసీపీ అధికారంలోకి రాగానే గంగమ్మ జాతరలో వేట తలలు నరికినట్టు రప్పా రప్పా నరుకుతాం ఒక్కొక్కడినీ..!" అంటూ జగన్ పర్యటన సందర్భంగా వైసీపీ శ్రేణులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వ్యవహారం తీవ్ర చర్చనీయాంశం అవుతోన్న వేళ.. వైఎస్ జగన్ స్పందించారు. ఇందులో భాగంగా... ఆ తరహా తీరును వెనకేసుకు రావడం గమనార్హం. ఈ సందర్భంగా స్పందించిన జగన్... "గంగమ్మతల్లి జాతరలో పొట్టేళ్ల తలలు నరికినట్టు నరికేస్తా" అని పోస్టర్ పెట్టారు. అది 'పుష్ప' సినిమా డైలాగ్. అది పోస్టర్ లో పెట్టినా తప్పేనా..? మనం ప్రజాస్వామ్యం లోనే ఉన్నామా..? పుష్పలో ఫొటోలు పెట్టినా,గడ్డం చేతితో అటు రుద్దుకున్నా.. ఇటు రుద్దుకున్నా తప్పేనా?" అని కాస్త వ్యంగంగా స్పందించారు!ఇదే సమయంలో... "ఆ పోస్టర్ పట్టుకున్న వ్యక్తికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కూడా ఉందట.. అంటే.. టీడీపీ సానుభూ తిపరుడు కూడా చంద్రబాబుపై కోపంతో మారాడని సంతోషం పడదాం.. తెలుగుదేశం పార్టీని రప్పా.. రప్పా.. కోసేస్తా అని అంటున్నాడని ఆనందపడదాం" అంటూ వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు.ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే... అది సినిమాలో డైలాగ్ అన్న విషయం ఆ ఫ్లెక్సి పెట్టిన వ్యక్తితో పాటు, జగన్ తో పాటు అందరికీ తెలిసిన విషయమే. కాకపోతే.. రాజకీయాల్లో, ప్రజాస్వామ్యంలో అలాంటి డైలాగులకు చోటు ఉందా అనేది ప్రశ్న! ఆ ఫోస్టర్ పెట్టిన యువకుడు ఏదో ఆవేశంగానో, అజ్ఞానంతోనో పెట్టాడను కున్నా.. అతడి పని పోలీసులు చూసుకుంటారు.అయితే... ఐదేళ్లు రాష్ట్ర ముఖ్య మంత్రిగా పనిచేసిన జగన్.. ఇలాంటి విషయాల్లో కార్యకర్తలను మందలించాలి.. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ప్లకార్డులు ప్రదర్శించినవారిపై చర్యలు తీసుకోవాలి.. అది లేదు సరికదా... అవి సినిమా డైలాగులని, అవి కూడా చెప్పుకున్నా తప్పేనా అని మాట్లాడటం ఏమాత్రం ఆహ్వానించదగ్గ పరిణామం కాదని అంటున్నారు పరిశీలకులు! సమాజంలో ఉద్రిక్తతలు రేపే ఇంకా చాలా డైలాగులు చాలా సినిమాల్లో ఉంటాయి.. వాటిలో కొన్ని బూతులు కూడా ఉంటాయి. వాటన్నింటిని కూడా పోస్టర్స్ లో పెట్టి ప్రదర్శించమని జగన్ చెబుతున్నారను కోవాలా.. లేక, తన కార్యకర్తలు ఫ్లెక్సీల్లో పెట్టిన ఆలోచనే తన మనసులో కూడా ఉందని, తనకు మరోసారి అధికారం ఇస్తే జరిగేది అదే అని చెప్పాలనుకున్నారా అని ప్రశ్నిస్తున్నారు.

**చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్!:**

జగన్ పల్నాడు జిల్లా పర్యటనపై తాజాగా చంద్రబాబు స్పందించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇందులో భాగంగా.. ఇరుకు సందుల్లో సమావేశాలు నిర్వహించారు.. హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపారు.. రాష్ట్రంలో ఎప్పుడైనా ఇలాంటి పోకడలు చూశారా? చంపండంటూ ప్లకార్డుల ప్రదర్శనతో ఆనందిస్తున్నారు అని చెప్పిన చంద్రబాబు... సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు.ఇందులో భాగంగా... సమాజంలో ఇలాంటి పోకడలు చాలా ప్రమాదకరమని.. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్ లు, రౌడీలకు విగ్రహాలు పెడుతున్నారని.. రాజకీయం చేస్తే వదిలిపెట్టనని.. తాట తీస్తా అని చంద్రబాబు మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయారని.. కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందే ఆ వ్యక్తి చనిపోయారని చెప్పిన చంద్రబాబు.. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఇప్పుడు పరామర్శా? అని ప్రశ్నించారు.

# ప్రధాని మోడీ దౌత్యచాతుర్యం



న్యూఢిల్లీ,కొన్ని నెలల నిశ్శబ్దం తరువాత ప్రధాని నరేంద్ర మోడీ కెనడాలో జి7 దేశాల సదస్సులో తన దౌత్య చాకచక్యాన్ని ప్రదర్శించి భారత్‌కు అనుకూలంగా రెండు అంశాలను తిరిగి సరిచేయగలిగారు. మొదటిది భారత్ పాకిస్తాన్ దేశాల మధ్య సయోధ్య తానే కుదిర్చి కాల్పుల విరమణ చేయించానని ట్రంప్ చేస్తున్న ప్రచారానికి అడ్డుకట్ట వేయగలిగారు. రెండోది గత రెండేళ్లుగా భారత్ కెనడా దేశాల మధ్య దౌత్యసంబంధాల్లో ఏర్పడిన ప్రతిష్టంభనకు ముగింపు పలికారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు జి7 సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన భారత ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం నాడు ట్రంప్‌తో దాదాపు 35 నిమిషాల పాటు ఫోన్‌లో సంభాషించారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిణామాల నేపథ్యంలో జాతీయ భద్రతా మండలి సమావేశంలో పాల్గొనడానికి ఒక రోజు ముందుగానే ట్రంప్ కననిస్కిస్ నుండి అమెరికాకు వెళ్లిపోయారు. దీంతో మోడీ ట్రంప్ ముఖాముఖీగా కలుసుకుని చర్చించే అవకాశం లేకపోయింది. దాంతో మోడీ ఆయనతో టెలిఫోన్‌లో సంభాషించవలసి వచ్చిందని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మే 710 తేదీల్లో పాకిస్తాన్ భారత్ మధ్య జరిగిన పరిణామాలే వారిమధ్య సంభాషణల్లో చోటు చేసుకున్నాయని మిస్రీ తెలిపారు. భారత్ పాకిస్తాన్ కాల్పుల విరమణ (%ఖుఎఆర్ఖుఅ ఎఘుంవ టఅతీవ%) లో మూడో వ్యక్తి మధ్యవర్తిత్వం ఏదీ లేదని, అలాగే ఇందులో వాణిజ్య ఒప్పందాల ప్రభావం కూడా లేదని, ఉభయ దేశాల మిలిటరీ నాయకత్వాల మధ్య అంగీకారం కుదిరిందని ట్రంప్‌కు మోడీ వివరించారు. పాకిస్తాన్ అభ్యర్థించడం వల్లనే భారత్ కాల్పులను ఆపగలిగిందని మోడీ వివరించారు. ఇక యుద్ధం ఆపకపోతే మీతో వాణిజ్యం ఆపేస్తానని భారత్‌ను ట్రంప్ బెదిరించారని వచ్చిన వార్తలపై కూడా మోడీ ట్రంప్‌నకు స్పష్టతనిచ్చారు.ఇదంతా విన్నాక ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ సాగిస్తున్న పోరుకు ట్రంప్ మద్దతు పలికారు. ఈ పర్యవసానాల ఫలితంగానే ఇన్నాళ్లూ భారత్ పాకిస్తాన్ మధ్య తానే శాంతి ఒప్పందం కుదిర్చి, యుద్ధం ఆపగలిగానని బాహాటంగా చెప్పుకొచ్చిన ట్రంప్ ఇప్పుడు ఆ రెండు దేశాలే తమకు తాము ఒప్పందం కుదుర్చుకున్నాయని, ఇందులో తన మధ్యవర్తిత్వం ఏదీ లేదని ప్రకటించడం గమనార్హం. ఈ టెలిఫోన్ సంభాషణలో చివర్లో మోడీని ట్రంప్ అమెరికాకు ఆహ్వానించారు. కెనడాలో జి7 శిఖరాగ్ర సదస్సు ముగిశాక తిరుగు ప్రయాణంలో అమెరికాకు వచ్చిపోవాలని మోడీని ట్రంప్ కోరారు. క్రొయేషియాలో పర్యటించాల్సి ఉన్నందున అమెరికాలో పర్యటించడం కుదరదని ట్రంప్‌నకు మోడీ సుతిమెత్తగా చెప్పి ట్రంప్ అభ్యర్థనను తిరస్కరించడం ప్రత్యేకంగా గమనించాల్సిన అంశం. ఈ సందర్భంగా భారత్‌లో ఈ ఏడాది తరువాత జరగనున్న క్వాడ్ సదస్సుకు ట్రంప్‌ను మోడీ ఆహ్వానించడం కొసమెరుపు.మోడీ జి7 సదస్సు అధ్యక్ష ఉపన్యాసంలో ట్రంప్ పేరు ప్రస్తావించకుండా బాధిత దేశానికి, ఉగ్రవాద దేశానికి కృత్రిమ సమానత్వాన్ని అమెరికా అధినేత ఆపాదించడాన్ని ఆక్షేపించారు. మోడీతో టెలిఫోన్ సంభాషణ తరువాత కూడా శ్వేతభవనం వద్ద మీడియాతో ప్రపంచం లోని దేశాల మధ్య సంఘర్షణలను నివారించే శాంతిదూతగా తనకు తాను ఆపాదించుకుంటూ యుద్ధాలను తాను ఆపగలిగానని ప్రస్తావించారు. ట్రంప్ యూటర్న్ అయినప్పటికీ, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ట్రంప్ వైఖరిపై విపక్షాలు తీవ్ర నిరసన తెలియజేసిన నేపథ్యంలో మోడీ తన వైఖరిని ట్రంప్‌కు గట్టిగా వివరించడంలో కృతకృత్యులయ్యారు. జి7 సదస్సు సందర్భంగా మోడీ చెప్పుకోదగిన కీలకమైన మరో అంశాన్ని సాధించగలిగారు. భారత్ కెనడా మధ్య గత రెండేళ్లుగా దౌత్యపరమైన ప్రతిష్టంభనకు ముగింపు పలికారు.వీలైనంత త్వరలో భారత్, కెనడా దేశాల్లో పరస్పరంగా హైకమిషనర్లను తిరిగి నియమించుకోవడానికి నిర్ణయం తీసుకున్నారు. జస్టిన్ ట్రూడో వారసుడు మార్క్ కార్నీ జి7 సదస్సులో మోడీతో చర్చలు జరిపిన తరువాత ఉభయ దేశాల మధ్య దౌత్య విభేదాలను పరిష్కరించుకుని సంబంధాల పెంపునకు నిర్ణయించడం దౌత్యపరంగా విజయం సాధించినట్టే. ట్రంప్ టారిఫ్‌ల భారానికి కెనడా ఆర్థికంగా అతలాకుతలమవుతున్న సంగతి తెలిసిందే.ఈ అంశం కూడా చర్చల్లో చోటు చేసుకుంది. ఇదిలా ఉండగా భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు కెనడా కేంద్రంగా మారుతోందని భారత్ గత కొన్నాళ్లుగా ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నా పట్టించుకోని కెనడా ప్రభుత్వంలో ఇప్పుడు మార్పు వచ్చింది. భారత్‌లో హింసను ప్రోత్సహించడానికి, దాడులు చేయడానికి అవసరమైన నిధులు సమకూర్చుకోడానికి ఖలిస్థానీ అతివాదులు కెనడాను తమ స్థావరంగా వినియోగించుకుంటున్నారని కెనడా ఒప్పుకోవడం విశేషం.ఈ మేరకు కెనడా నిఘా సంస్థ నివేదిక వెల్లడించింది. భారత్ లోని పంజాబ్ ప్రాంతంలో ప్రత్యేక ఖలిస్థానీ దేశం తీసుకు రావాలని ఈ అతివాదులు కుట్రలు పన్నుతున్నారని ఆ నివేదిక హెచ్చరించింది. 2023 లో ఖలిస్థానీ వేర్పాటువాద నేత హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య సంఘటనతో భారత్, కెనడా దేశాల మధ్య విభేదాలు తీవ్ర రూపం దాల్చాయి. నిజ్జర్ హత్య వెనుక భారత ఏజెంట్ల ప్రమేయం ఉందని సాక్షాత్తు ఆనాటి కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోనే ఆరోపించడంతో దౌత్య సంబంధాలు దెబ్బ తిన్నాయి. అయితే కెనడాలో కొత్తగా మార్క్ కార్నీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత భారత్‌తో దౌత్య సంబంధాలను తిరిగి పునరుద్ధరించుకోవాలని కెనడా ఆకాంక్షించింది. జి7 దేశాల కూటమిలో భారత్‌కు సభ్యత్వం లేకపోయినా భారత ప్రధాని మోడీని కెనడా ప్రధాని మార్క్ కార్నీ ప్రత్యేకించి ఆహ్వానించడం కీలక మలుపు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

సిద్దిపేట, పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ప్రతి ఇందిరమ్మ ఇంటికి తమ ప్రభుత్వం రూ.5లక్షలు ఇస్తోందని అన్నారు. సిద్దిపేట జిల్లాకు 12వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని చెప్పారు. ప్రతి గ్రామంలోని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. పేదరికాన్ని దూరం చేయాలని ఇందిరాగాంధీ గరీబ్ హటావో పేరుతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ పేదలకు మంచి చేయాలనే 200యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నారని పేర్కొన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మీడియాతో మాట్లాడుతూ.. సిద్దిపేటలో అడ్వాన్స్ టెక్నాలజీతో స్కిల్ డెవలప్‌మెంట్‌ని ప్రారంభిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే హామీలు నెరవేరుస్తారా అని ప్రజల్లో అనుమానం ఉండేదని చెప్పారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక రూ. 8లక్షల కోట్లు అప్పు అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కంకణం కట్టుకుందని మంత్రి వివేక్ తెలిపారు. మ ప్రభుత్వం పేదలను ఆదుకోవాలని ఆలోచన చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. మహిళలకు రూ.500లకు గ్యాస్ సిలిండర్, ఉచిత బస్ సౌకర్యం అందిస్తున్నామని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు రూ. 23వేల కోట్ల రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. సుమారు రూ.10వేల కోట్ల రైతు భరోసా నిధులను సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల విడుదల చేశారని తెలిపారు. రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని చెప్పారు. సన్నవడ్లు పండించే రైతులకు ప్రభుత్వం రూ.500ల బోనస్ ఇస్తోందని వెల్లడించారు మంత్రి వివేక్ వెంకటస్వామి. అంతకుముందు గజ్వేల్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను మంత్రి వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమావతి పాల్గొన్నారు. గజ్వేల్‌లో 3వేల డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఎన్నికలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.

# పత్తివైపు అధిక రైతుల మొగ్గు

ఆదిలాబాద్,అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి.. అన్న చందంగా మారింది మిర్చి రైతుల పరిస్థితి. ప్రభుత్వాల అసమర్థత కారణంగా ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అల్లాడారు. కనీసం పండించిన పంటను అమ్ముదామంటే మార్కెట్లో కొనేవారు కరవయ్యారు. దిక్కుతోచక పంటను కొందరు స్వయాన తగులబెట్టి తమ కడుపు మంటను వెళ్లగక్కారు. మరికొందరు కూలీ కూడా వెళ్లదని పంటను చేలల్లోనే వదిలేసారు. చేసేది లేక నిస్సహాయంగా ఆగ్రహాన్ని, ఆవేదనను తమలోనే అణచివేసుకున్నారు. దీంతో ప్రస్తుతం మళ్లీ మిర్చివేయాలంటేనే భయపడుతున్నారు. దీంతో మరోమారుపత్తి వేసేందుకు రైతులు సమాయత్తం అయ్యారు. మిరప పంట సాగు చేసినా అందుకు తగ్గట్లు మార్కెట్ సౌకర్యం లేకపోవడం, రోజురోజుకు ధర తగ్గడం వల్ల మిరప పంట సాగుచేసిన రైతులకు శాపంగా మారింది. పత్తి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ప్రభుత్వం సూచించిన మేరకు అన్నదాతలు పంట మార్పిడికి శ్రీకారం చుట్టారు. దీనికితోడు జిల్లాలో మిరప పంటకు అనువైన నేలలు ఉండటంతో ఎక్కువ మంది రైతులు పత్తికి బదులు మిరప వైపు మొగ్గుచూపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పత్తి, వరి పంటల తర్వాత మూడో పంటగా మిరప సాగు చేయడం విశేషం. పంటను మార్కెట్‌కు తరలిస్తే ఖర్చులు కూడా వెళ్లక మిరప రైతు కుదేలు అయ్యారు. మొదట తీసిన పంటే పూర్తి స్థాయిలో అమ్మకపోగా.. కనీసం మరో రెండు దఫాలుగా తీయాల్సిన పంట చేలోనే ఉండిపోయింది. దిగుబడులు ఆశాజనకంగా ఉన్నా.. అందుకు తగ్గట్లు ధర లేకపోవడం మిరప రైతులను కుదేలు అయ్యేలా చేసింది. స్థానికంగా మిరప పంటను కొనుగోలు చేసేందుకు మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో జిల్లా రైతులు పక్క రాష్ట్రంలోని నాగ్‌పూర్ మార్కెట్‌పై ఆధారపడ్డారు. గతేడాది పలికిన ధరే ఈసారి పలుకుతుందని.. కష్టాలు తీరుతాయని కౌలుకు తీసుకొని కొందరు పంట సాగు చేశారు. మిర్చి ద్వారా నష్టపోయిన రైతులు ఇప్పుడు పత్తి ద్వారా అదృష్టం పరీక్షించుకోబోతున్నారు.

# అంతరించిపోతున్న బీడీ పరిశ్రమ

నిర్మల్, ప్రస్తుతం మారిన పరిస్థితుల కారణంగా జిల్లాలో బీడీ పరిశ్రమ దాదాపుగా అంతరించిపోయిందనే అంటున్నారు. రోజురోజుకూ బీడీ పరిశ్రమ బలహీన పడుతుండటం కార్మికులకు శాపంగా మారుతోంది. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రభుత్వాలు చేస్తున్న ప్రచారాలు, సిగరెటc వినియోగ ప్రాబల్యం పెరగడం లాంటి అంశాలన్నీ బీడీ పరిశ్రమను దెబ్బతీస్తూ వస్తున్నాయి. వేలాది మంది బీడీ కార్మికులకు ఉపాధిపై భరోసా రోజురోజుకూ కరవవుతున్న క్రమంలో తప్పుకుంటు న్నారు. పొగాకు దుష్ఫలితాలపై సమాజంలో అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం లక్షలాది మంది బీడీ కార్మికుల జీవనాన్ని ప్రభావితం చేస్తోంది. కారణం.. బీడీ పరిశ్రమ కేంద్రీకృతమైన ఈ ప్రాంతంలో ప్రత్యామ్నాయ ఉపాధి కరవైంది. బీడీ వినియోగం తగ్గిపోవడంతో ఈ పరిశ్రమ యజమానులు ఉత్పత్తిని తగ్గిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో బీడీకి డిమాండ్ వారిపై ఆధారపడి జీవిస్తున్న వారందరికీ స్వయం ఉపాధిపై, వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి తాత్కాలిక ఉద్యోగులుగా తీసుకోనున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇదే వృత్తిని నమ్ముకొని వీరంతా జీవనం సాగిస్తున్నారు. బీడీ పరిశ్రమ సంక్షోభంలో నెట్టుకొస్తున్న తరుణంలో ప్రభుత్వం వీరికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో బతుకులు బాగుపడనున్నాయి. నిర్మల్ జిల్లాలో ఉన్న 60 వేల మంది కార్మికులతో పాటు వారిపై ఆధార పడుతున్న దాదాపు మరో 1.50 లక్షల మందికి ఉంటారని కార్మికశాఖ అధికారులు అంచనా వేశారు. ఉద్యానవనం (పండ్లు, పూలు, కూరగాయల సాగు), కోళ్ల పరిశ్రమ, గేదెలు, గొర్రెల పెంపకం, కుట్టు శిక్షణ, ఎంబ్రాయిడరీ, చేతి వృత్తులు, అగర్‌బత్తుల తయారీ, పాపడ్, పచ్చళ్ల తయారీపై ఆసక్తి చూపుతున్నారు. వీటితో పాటు వివిధశాఖల్లో దినసరి ఉద్యోగాలుగా పనులు చేసేందుకు కూడా శిక్షణ ఇవ్వనున్నారు. ఇందులో టైలరింగ్, బ్యూటీషియన్, బ్యాంకింగ్, ÷నాన్స్, బీమా ఏజెంట్లు, ఆసుపత్రుల్లో సేవలు, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్, పశువైద్య సేవలపై శిక్షణ ఇవ్వనున్నారు. బీడీ కంపెనీలు ఎప్పుడు మూతపడుతున్నాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. బీడీలు చుట్టడమే జీవనాధారంగా ఉన్న అనేక కుటుంబాల భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుంది. స్వయం ఉపాధి పొందేందుకు రుణ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది.

# అజెండా వర్కవుటయ్యేనా ..!

అమరావతి,రాజకీయాల్లో నాయకులకు అజెండాలు ఉండొచ్చు. పార్టీలపరంగా ఉన్న సిద్ధాంతాలను బట్టి నిర్ణయం తీసుకునే లేదా నిర్మించే అజెండాలను ప్రజల్లోకి తీసుకెళ్లొచ్చు. వాటిపై పోరాటం చేయడం ద్వారా వాటిని ఫాలో కావడం ద్వారా నాయకులు పదవులు కూడా పొందవచ్చు. కానీ సొంత అజెండాలు పెట్టుకుంటే మాత్రం అది చాలా ప్రమాదకరం. కొంతమందికి మాత్రమే ఈ విషయంలో కలిసి వచ్చిన పరిస్థితులు రాష్ట్రంలో చూసాం. చాలామంది సొంత అజెండాలు పెట్టుకుని రాజకీయంగా మనుగడ కోల్పోయిన వారు ఉన్నారు.ఇలా చూసుకుంటే బీజేపీలో సొంత అజెండాని అమలు చేస్తున్నారనే వాదన విష్ణుకుమార్ రాజు విషయంలో బలంగా వినిపిస్తోంది. విశాఖ ఉత్తరం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న విష్ణు కుమార్ రాజు బిజెపి లో ఇతర నాయకులకు భిన్నంగా సొంతంగా అజెండాను ఏర్పాటు చేసుకుని దానిని సాధించేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని వాదన వినిపిస్తోంది. గత ఏడాది ఎన్నికలకు ముందు కూడా ఇలానే సొంత అజెండా పెట్టుకున్నారని నాయకులు అంతర్గత చర్చల్లోనే కాదు బహిరంగంగా కూడా వ్యాఖ్యానించారు. టిడిపికి మద్దతుగా ఉన్నారని చంద్రబాబుకు అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తున్నారని సోము వీర్రాజు లాంటి వాళ్ళు బహిరంగంగానే విమర్శించారు. దీంతోనే పార్టీలో ఆయన ఒకరకంగా ఏకాకిగా మారిన పరిస్థితి గత ఐదేళ్లలో చూడాల్సి వచ్చింది. ఆ తర్వాత కూడా ఆయన తన విధానాన్ని మార్చుకోలేకపోతుం డడం ప్రస్తుతం పార్టీలో అంతర్గత చర్చిగా మారింది. సొంత అజెండాను పెట్టుకుని ఉద్దేశపూర్వకంగా కొంతమంది వ్యక్తులను ఆయన టార్గెట్ చేస్తున్నారని ఇది పార్టీకి మంచిది కాదని కూడా సోము వీర్రాజు లాంటి నాయకులు అభిప్రాయపడుతున్నారు.ముఖ్యంగా విశాఖపట్నంలో భూముల కుంభకోణం విషయంలో విష్ణుకుమార్ రాజు లేవనెత్తుతున్న అభిప్రాయాలను చంద్రబాబు సైతం యావగించుకునేలాగా ఉన్నాయనేది ప్రస్తుతం వినిపిస్తున్న మాట. సాధారణంగా వైసిపి పై విష్ణుకుమార్ రాజు నిప్పులు చేరుగుతారు. అసెంబ్లీలో అయినా ఇటు బయటైనా ఎక్కడ అవకాశం వచ్చినా తనకు ఇవ్వాల్సిన కాంట్రాక్టు సొమ్ములు ఇవ్వకుండా ఏడిపించారని తనను కూడా వైసీపీలో చేరాలని ఒత్తిడి చేశారని గతంలో ఆయన చెప్పుకొచ్చారు. ఆ తర్వాత కూడా జగన్ను పదేపదే టార్గెట్ చేస్తూ వచ్చారు. దీంతో కూటమి నాయకులు విష్ణును ఓన్ చేసుకుని వారి పక్కన సీటు కూడా కల్పించిన సందర్భాలు ఉన్నాయి.అయితే ఇప్పుడు కూటమి నాయకుల్ని విష్ణుకుమార్ రాజు టార్గెట్ చేయటం మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు కేంద్రంగా రాజకీయాలను చేస్తుండడం భూకబ్జాల విషయంలో పోరాటం చేస్తానంటూ ప్రకటనలు చేయటం వంటివి ఇటు బిజెపిలోను, అటు కూటమి నాయకులను కూడా అసంతృప్తిని రేపు తోంది. తద్వారా విష్ణుకుమార్ రాజు అందరికీ దూరం అవుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. నిజానికి విష్ణుకుమార్ రాజు ఉత్తరాంధ్ర రాజకీయాల్లో బలమైన నాయకుడిగా ముఖ్యంగా విశాఖపట్నంలో ఒక పద్ధతి అయిన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు.

## నగరంలోని పారామౌంట్ కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్

హైదరాబాద్,హైదరాబాద్ నగరంలోని పారామౌంట్ కాలనీలో శుక్రవారం తెల్లవారు జామున పెద్దఎత్తున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించడంతో ఉద్రిక్తత నెలకొంది. అక్రమ చట్టవ్యతిరేక కార్యకలాపాలు, విదేశీయుల అక్రమ నివాసాలపై ఆధారంగా పోలీసులు ఈ ఆపరేషన్ చేపట్టారు. సుమారు 150 మంది పోలీసులు తెల్లవారుజాము 3 గంటల సమయంలో ఈ కాలనీని చుట్టుముట్టి సోదాలు ప్రారంభించారు. లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్, హెచ్ఎన్ఎయూ, ఏఆర్ విభాగాలకు చెందిన పోలీసులు ఈ తనిఖీలలో పాల్గొన్నారు. ఈ సెర్చ్లో నైజీరియా, ఇథియోపియా, కెన్యా, సోమాలియా దేశాలకు చెందిన వలసదారులు పెద్దఎత్తున ఉన్నట్లు గుర్తించారు. వీరిలో చాలామంది భారతదేశం వీసా గడువు ముగిసినప్పటికీ అక్రమంగా నివసిస్తూ ఇల్లీగల్ కార్యకలాపాల్లో భాగం అవుతున్నట్లు పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తనిఖీల్లో మొత్తం 18 మంది విదేశీయులు వీసా గడువు ముగిసినప్పటికీ అక్రమంగా జీవిస్తున్నట్లు గుర్తించారు. వారిని గుర్తించిన పోలీసులు త్వరలోనే డిపోర్ట్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సోదాల సందర్భంగా డాక్యుమెంట్లు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 50కి పైగా బైకులు, 5 కార్లను పోలీసులు సీజ్ చేశారు. అంతేకాక, గుట్టుచప్పుడు కాకుండా నడిపిస్తున్న బెల్ట్ షాపులు, హుక్కా సెంటర్లను గుర్తించి పెద్ద ఎత్తున మద్యం బాటిళ్లు, గ్యాస్ సిలిండర్లను సీజ్ చేశారు. మద్యం అక్రమ నిల్వలు బయటపడటంతో, స్థానికంగా నడుస్తున్న చట్టవ్యతిరేక కార్యకలాపాలపై మరింత దృష్టి పెట్టినట్లు పోలీసులు అన్నారు. ఈ సందర్భంగా సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్ మాట్లాడుతూ, 'పారా మౌంట్ కాలనీలో కార్డన్ సెర్చ్తో పాటు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించాం. వీసా గడువు ముగిసినా ఇక్కడే ఉండిపోయిన విదేశీయులను గుర్తించాం. వారి వివరాలను సేకరించి, త్వరలోనే డిపోర్ట్ చేయనున్నాం. మాదకద్రవ్యాల విషయంలో మేము చాలా సీరియస్గా ఉన్నాం. ఈ సెర్చ్లో డ్రగ్స్ లభించలేదు. కానీ భవిష్యత్ లో ఇలాంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటాం' అని తెలిపారు. ఈ కార్డన్ సెర్చ్తో నగరంలోని ఇతర అనుమానాస్పద ప్రాంతాల్లో కూడా ఇలాంటి తనిఖీలు జరపనున్నట్లు పోలీసులు సంకేతాలు ఇస్తున్నారు. విదేశీయుల పేరుతో జరుగుతున్న అక్రమ కార్యకలాపాలపై పూర్తిస్థాయిలో పట్టు సాధించేందుకు ఇది ఒక ముందడుగుగా మారింది.

## పదిలక్షల సాయం ప్రకటించిన జగన్

గుంటూరు, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటన సందర్భంగా ఏటుకూరు బైపాస్ వద్ద కారు ఢీకొని మృతి చెందిన వెంగళాయపాలెంకు చెందిన చీలి సింగయ్య కుటుంబానికి జగన్ పదిలక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. వైసీపీ నేతలు అంబటి రాంబాబు, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి, బలసాని కిరణ్ కుమార్, నూరిఫాతిమాలు శుక్రవారం వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వైసీపీ పార్టీ తరఫున 10 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును అందజేశారు. సింగయ్యను ఢీకొట్టిన వాహనం వైసీపీ నేత దేవినేని అవినాష్ ప్రధాన అనుచరుడు గొట్టిపాటి హరీష్కు చెందినదిగా పోలీసులు గుర్తించారు. గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ 'సింగయ్య వైసీపీ కార్యకర్త, వైఎస్ జగన్ అభిమాని. జగన్ పర్యటనలో కారు యాక్సిడెంట్తో సింగయ్య మృతి చెందారు. ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది. విషయం తెలిసిన వెంటనే జగన్ ఆయన కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును సింగయ్య భార్యకు అందించాం. సింగయ్య మృతిని కూడా ప్రభుత్వం రాజకీయం చెయ్యాలని చూసింది. జగన్ పర్యటనపై వైసీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు కేసులు పెడుతున్నారు. పోలీసులు ఎన్ని కేసులు పెట్టినా ఎవరూ భయపడరు, వాటిపై న్యాయపోరాటం చేస్తాం. వైసీపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అక్రమంగా నిర్బంధిస్తే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. జగన్ పర్యటనకు ప్రజలను రానివ్వకుండా చేయాలని ప్రభుత్వం, పోలీసులు ద్వారా కుట్ర పన్నింది. ఆ కుట్రను ఛేదించుకుంటూ వేలాది మంది జనం తరలివచ్చారని అన్నారు. 'సింగయ్య వైసీపీకి కరుడుగట్టిన కార్యకర్త. యాక్సిడెంట్లో ఆయన చనిపోవడం బాధాకరం. ఈ విషయం తెలుసుకోగానే వైఎస్ జగన్ మమ్మల్ని అందరినీ సింగయ్య ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి అండగా ఉండమని ఆదేశించారు. జగన్ పంపిన 10 లక్షలు ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును ఆ కుటుంబానికి అందించాం. సింగయ్య కుటుంబానికి పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎంత దూరం ?

న్యూఢిల్లీ,దేశంలో కాంగ్రెస్ పార్టీ అతి పురాతనమైనది. దాదాపుగా చూస్తే నూటాభై ఏళ్ళ చరిత్ర కలిగినది. ఒక విదేశీ వనిత స్థాపించిన కాంగ్రెస్ దేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలకమైన పాత్ర పోషించింది. స్వాతంత్ర్యం అనంతరం సుదీర్ఘ కాలం పాటు ఈ దేశాన్ని ఏలింది. ఈ రోజుకు దేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళ అయితే అందులో అరవై ఏళ్ల పాటు ఏలింది కాంగ్రెస్ పార్టీనే.ఇక కాంగ్రెస్ పార్టీలో గాంధీ కుటుంబమే ప్రధాని పదవిని హెచ్చు కాలం నిర్వహించింది. నెహ్రూ ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ పాలన కలుపుకుంటే 38 ఏళ్ల పాటు వారే దేశాన్ని పాలించారు. రాజీవ్ గాంధీతో గాంధీల పాలనకు చెక్ పడింది. 1989 డిసెంబర్ లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడి రాజీవ్ మాజీ అయ్యారు. 1991 మేలో ఆయన మరణించారు. ఇక కాంగ్రెసేతర ప్రధానులలో పీవీ నరసింహారావు అయిదేళ్ళ పాటు పాలిస్తే మన్మోహన్ సింగ్ పదేళ్ళ పాటు పాలించారు.గాంధీ వంశంలో ఐదవ తరం వారసుడిగా 2004లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాహుల్ గాంధీ ప్రవేశించారు. ఆయన 34 ఏళ్ళ వయసులో తొలిసారి అమేథీ నుంచి పోటీ చేసి ఎంపీ అయ్యారు. ఆ సమయంలో రెండు సార్లు కాంగ్రెస్ నాయకత్వంలో యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. కానీ రాహుల్ గాంధీ ప్రధాని అవలేదు. చేతిలో అధికారం ఉన్నా ఆయనే వద్దు అనుకున్నారు. అనుభవం రావాలని ఆగినట్లుగా ప్రచారం సాగింది. కనీసం 2009లో అయినా ఆయన ప్రధాని సీటు అఫర్ వచ్చినా తిరస్కరించారు అన్న ప్రచారం అప్పట్లో సాగింది.మొత్తానికి చూస్తే గడచిన మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడి ప్రతిపక్షంలోనే ఉంది. ఇలా చూస్తే కనుక 21 ఏళ్ళ రాహుల్ గాంధీ పొలిటికల్ కెరీర్ లో ఆయన గ్రాఫ్ అయితే నెమ్మదిగానే సాగుతోంది అని చెప్పాలి. గతానికి పోలిస్తే ఆయన రాజకీయంగా రాటు దేలారు. కానీ బీజేపీకి వ్యూహాలకు తగిన ప్రతి వ్యూహాలను రూపొందించడంలో ఇంకా తడబడుతున్నారనే చెప్పాల్సి ఉంది.ఇక 2024 ఎన్నికల తరువాత లీడర్ ఆఫ్ అపోజిషన్ గ లోక్ సభలో ఆయన కేబినెట్ హోదాతో స్థానం దక్కించుకున్నారు . ఒక విధంగా చెప్పాలంటే రాహుల్ గాంధీ పొలిటికల్ కెరీర్ లో ఇదే ఆయన అందుకున్న అతి పెద్ద అధికార పదవి. ఒక విధంగా ఆయన వెయిటింగ్ ప్రైమ్ మినిస్టర్ గా కూడా ఉన్నారు.

# మూడో ప్రపంచయుద్ధం అనివార్యమా?



న్యూఢిల్లీ,గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న పరిణామాలను గమనిస్తుంటే ప్రపంచం మూడో యుద్ధం వైపు అడుగులేస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ మధ్య చాలా దేశాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు, యుద్ధాలు ప్రస్తుతం ఉచ్ఛదశలో ఉన్నాయి.నానాటికీ పెచ్చరిల్లుతున్న మధ్యప్రాచ్యంలోని సమర సన్నాహాలు, యూరప్?లో ఘర్షణలు, ఆసియాలో నివురుగప్పిన నిప్పులాంటి స్థితి.. మూడో ప్రపంచయుద్ధం ఎంతో దూరంలో లేదని సూచిస్తున్నాయి. ఈ పరిస్థితికి కారణమవుతున్నపెద్దలెవరో తెలుసుకోవడానికి గొప్పగా కష్టపడనవసరం లేదు. అందులో ఐదారుగురు ముఖ్యమైన నేతలు ఉన్నారు. మిగతావారంతా వారి స్వంత శత్రుదేశాలతో తలపడే ప్రయత్నాల్లో ఉన్నారు. వీరందరిలో మిత్రులున్నారు. శత్రువులూ ఉన్నారు. వారో పక్క, వీరో పక్క కలిస్తే, ఇక మనం మరో ప్రపంచ యుద్ధంలోకి అడుగుపెట్టినట్లే. ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్? ట్రంప్?, బెంజమిన్? నెతన్యాహు, అయెతుల్లా ఖమేనీ, వ్లాదిమిర్? పుతిన్?, ? వ్లదీమిర్ జెలెన్?స్కీ ప్రధానపాత్రధారులు కాగా, పాకిస్తాన్? మిలిటరీ జనరల్ ఆసిఫ్? మునీర్?, బ్రిటిష్? ప్రధాని కీర్? స్టార్మర్? సహాయపాత్రలు పోషిస్తున్నారు. యుద్ధక్షేత్రంలో ఇప్పటికే ఉన్న రష్యా-యూక్రెయిన్?, ఇజ్రాయెల్%-ఇరాన్లలో అమెరికా అటు ఉక్రెయిన్?కు, ఇటు ఇజ్రాయెల్?కు ప్రధాన మద్దతుదారుగా మాత్రమే కాక, వారికి అండగా యుద్ధంలోకి దిగడానికి సిద్ధంగా ఉంది. ప్రస్తుతం విషయమంతా ఇజ్రాయెల్?%-%ఇరాన్? మీదే ఉంది కాబట్టి, ఇరాన్?ను సర్వనాశనం చేసేదాకా అమెరికా, ఇజ్రాయెల్? నిద్రపోవు. బ్రిటన్? కూడా ఈ సమర సన్నద్ధత దృష్ట్యా తను కూడా తన ఏర్పాట్లలో మునిగిఉంది. యుద్ధం మొదలై ఐదు రోజులైనా, ఎవరూ తగ్గేట్టుగా కనబడటంలేదు. ఇరాన్? అణుశుద్ధి కేంద్రం, అధ్యక్షుడు ఖమేనీలను పూర్తిగా నిర్మూలించందే ఇజ్రాయెల్? శాంతించేలాలేదు.

### టార్గెట్ ఫోర్డో భూగర్భ అణు స్థావరం!

మరోపక్క అమెరికా అధ్యక్షుడు ట్రంప్?, జీ7 సదస్సును వీడి అర్ధంతరంగా స్వదేశానికి పయనమయ్యాడు. వెంటనే సంధాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా తన అధికారగణాన్ని ఆదేశించడం చూస్తే, ఇరాన్?కు మూడినట్లే కనబడుతోంది. బహుశా రాబోయే రెండు మూడు రోజుల్లో ఏదో పెద్ద సంఘటనే జరిగే అవకాశముంది. ఇరాన్? రహస్య అణుస్థావరమైన ఫోర్డో? భూగర్భ కేంద్రం ధ్వంసం చేయడమే అజెండా అయియుండవచ్చు. ఇప్పటికే ఇజ్రాయెల్? దానిపై దాడులు చేసింది కానీ, భూగర్భంలో చాలా లోతైన ప్రదేశంలో, అత్యంత భద్రత మధ్య ఉన్న ఫోర్డో, నతాంజ్? కేంద్రాలను నాశనం చేయడం దానివల్ల కాదు. అందుకు కావాల్సిన బాంబులు అమెరికా వద్ద మాత్రమే ఉన్నాయి. ఫోర్డో ? ఓ పర్వతం అడుగున భూమి లోపల ఉంది. దాన్ని ధ్వంసం చేయాలంటే అమెరికా వద్ద ఉన్న జీబీయూ -57 బంకర్ బస్టర్ బాంబు వల్లే సాధ్యం. 14టన్నుల బరువుండే ఈ బాంబు పర్వతంలోపలికి చొచ్చుకుపోయి భూగర్భంలో పేలిపోతుంది. దాన్ని ప్రయోగించగల బీ-2 బాంబర్లు ఇప్పటికే మధ్యప్రాచ్యానికి చేరుకున్నాయి. అమెరికా నౌకాదళం కూడా సమీపంలోనే మోహరించిఉంది. ఇరాన్? అధినేత ఖమేనీని అంతం చేయాలని పట్టుదలతో ఉన్న నెతన్యాహూను నియంత్రించడం ట్రంప్? వల్లకావడంలేదు. ఖమేనీ అంతమే యుద్ధానికి అంతం అని నెతన్యాహూ గట్టిగా భావిస్తున్నాడు. పైగా ఆయన ఎక్కడ దాక్కున్నాడో తమ వద్ద ఖచ్చితమైన సమాచారముందని అమెరికా అధ్యక్షుడు ప్రకటించాడు కూడా.

### తీవ్ర స్థాయికి ఉక్రెయిన్, రష్యా యుద్ధం

ఉక్రెయిన్-రష్యా యుద్ధం కూడా తీవ్రస్థాయికి చేరుకుంది. ఉక్రెయిన్ చేసిన డ్రోన్ దాడి వల్ల తన మెజారిటీ బాంబర్లను కోల్పోయిన రష్యా అవమానాగ్రహాలతో రగిలిపోతోంది. చిన్న చిన్న డ్రోన్లు తన పెను బాంబర్లను నాశనం చేయడం రష్యా తట్టుకోలేకపోతోంది. అందుకే కీవ్? మీద భారీ దాడికి దిగింది. ఇజ్రాయెల్?.. పాలస్తీనాపై కూడా దాడి కొనసాగిస్తోంది. గాజాలో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. వేలాదిమంది చిన్నపిల్లలు ఆహారం లేక చావు అంచున కొట్టుమిట్టాడుతున్నారు. వేరే దేశాలు పంపుతున్న మానవతాసాయం కూడా సరిగ్గా అందడంలేదన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇది ఒకే ఒక్క యుద్ధపు ఫలితం. ప్రపంచయుద్ధమే వస్తే%ా?

### యుద్ధంలోకి అమెరికా

యుద్ధం ప్రారంభమైందని ఇరాన్ సుప్రీం ఖమేనీ బుధవారం ఉదయం ఎక్స్లో ప్రకటించాడు. దీంతో అమెరికా యుద్ధంలోకి నేరుగా దిగబోతోంది. ఖమేనీ ఎక్కడ దాక్కున్నాడో తమకు తెలుసన్న ట్రంప్?, బేషరతుగా లొంగిపోవాలని ఖమేనీకి సూచించాడు కానీ, నేటి ఆయన ప్రకటన లొంగిపోవడమనే ప్రసక్తే లేదని, యుద్ధానికే సిద్ధమని, యూదురాజ్యాన్ని రానివ్వబోమని తేల్చి చెప్పింది. ఇరాన్? విదేశాంఖ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్? భాఫై అమెరికా ఈ యుద్ధంలో నేరుగా జోక్యం చేసుకుంటే మధ్య ప్రాచ్యంలో పూర్తిస్థాయి యుద్ధాన్ని చూడాల్సివస్తుందని హెచ్చరించారు. తమ మిత్రులైన అరబ్?దేశాలు, సాటి ముస్లిం దేశాన్ని నాశనం చేయడానికి తమ భూభాగాన్ని అమెరికా వాడుకోవడానికి ఒప్పుకోరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కానీ, ఇరాన్? అణ్వాయుధ సంపత్తిని కలిగిఉండటం కుదరదని తేల్చిచెప్పిన ట్రంప్?, ఆయా కేంద్రాల ధ్వంసానికే మొగ్గు చూపుతాడనేది నిర్వివాదాంశం. నతాంజ్?, ఫోర్డో అణుఇంధన శుద్ధి కేంద్రాలను పూర్తి స్థాయిలో నాశనం చేయాలంటే అది ఒక్క అమెరికాకే సాధ్యం. అందుకే ఇజ్రాయెల్? అమెరికా జోక్యాన్ని కోరుతోంది. బహుశా ఓ రెండు మూడు రోజుల్లో ఈ దిశగా ప్రయత్నాలు జరిగే అవకాశముంది.

### యుద్ధాన్ని కోరుకోవడం అమెరికా సహజ లక్షణం

యుద్ధోన్మాద దేశాల సంఖ్య పెరుగుతూఉండటం ఆందోళన కలిగించే అంశం. నిజానికి అమెరికా ఎప్పుడూ యుద్ధాన్నే కోరుకుంటుంది. తమ ఆయుధాలను, మందుగుండు సామాగ్రిని అమ్ముకోవాలంటే ప్రపంచంలో ఏదో మూల యుద్ధం జరుగుతూనే ఉండాలి. ట్రంప్? లాంటి ఆయుధ బేహారికి ఇదో చక్కటి అవకాశం. ఓ పక్క యుద్ధాలను ఆపేయడానికే పుట్టానంటూ ప్రగల్భాలు పలికే ట్రంప్?, అదే చేత్తో ఆయుధాలు అమ్మచూపుతాడు. అమెరికా అధ్యక్షుడికి ఏ దేశమైనా ఒకటే. పాకిస్తాన్?కూ, భారత్?కు ఆయనెప్పుడూ మంచి స్నేహితుడే. పాకిస్తాన్? నియంత సైనికాధికారిని విందుకు ఆహ్వానిస్తాడు. నరేంద్రమోదీని గట్టిగా ఆలింగనం చేసుకుంటాడు. అమెరికా గత అధ్యక్షుల ధోరణి కూడా అమెరికా ఫస్టే అయినప్పటికీ, ట్రంప్?లా దిగజారలేదు. అత్యున్నత దేశమైన అమెరికాకు అధ్యక్షులుగా హుందాగా ఉండేవారు. మాట్లాడే పద్ధతి, స్నేహాన్ని కోరుకునే తీరు, ఆఖరికి బెదిరించే తీరు కూడా సున్నితంగా ఉండేది. అమెరికాకు తనను మించిపోయే అవకాశమున్న దేశాలను అసలు వదిలిపెట్టదు. రష్యా అయినా చైనా అయినా ప్రస్తుతం భారత్? అయినా తనకు కంటగింపే. అందుకే రష్యా, చైనాలు అమెరికాకు ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్నాయి. డోనాల్డ్? ట్రంప్? వల్ల ఈ పరిస్థితి మరింత దిగజారింది. మరిన్ని దేశాలను తనకు శత్రువులుగా మార్చుకుంటున్నారు.

### అభివృద్ధిలో అమెరికాతో చైనా పోటీ

ఇక చైనా, విస్తీర్ణం దృష్ట్యా ప్రపంచంలోని అతిపెద్ద దేశాల్లో మూడో స్థానంలో ఉంది. అభివృద్ధిలో అమెరికాతో పోటీ పడుతోంది. జీడీపీలో అగ్రరాజ్యం తర్వాతి స్థానం చైనాదే. చైనాది కూడా అమెరికాలాంటి మనస్తత్వమే. విస్తరణవాదం బలంగా ఉన్న చైనా, విపరీతమైన భూసంపద కలిగిఉన్నా, ఇంకా తైవాన్?ను ఆక్రమించుకోవాలని, ఇటు భారత్?తో ఉన్న సరిహద్దును మెల్లగా జరుపుకుంటూ, అరుణాచల్?ప్రదేశ్? నాదేనంటూ వక్రబుద్ధిని చాటుతోంది. భారత్?ను ప్రధాన శత్రువుగా చూసే చైనా, భారత్? చుట్టూ ఉన్న చిన్నచిన్న దేశాలను అప్పులిచ్చి తనవైపుకు తిప్పుకుంటూ మెల్లగా అష్టదిగ్బంధనం చేస్తోంది. ఎటూ పాకిస్తాన్?కు అత్యంత మిత్రదేశంగా ఉంటూనే, నేపాల్?, భూటాన్?, మయన్మార్?, శ్రీలంక, అఫ్ఘనిస్తాన్? లాంటి పేదదేశాలకు అభివృద్ధి ఆశ చూపి లొంగదీసుకుంటోంది. ఒకవిధంగా మూడో ప్రపంచయుద్ధమంటూ వస్తే, చైనా అమెరికాలే మొదలుపెడతాయని, మిగతాదేశాలు ఏదో దానికి మద్దతుగా నిలబడాల్సివస్తుందని సింగపూర్? 'స్ట్రెయిట్స్? టైమ్స్?' పత్రిక పేర్కొంది.

### విస్తరణవాదంతోనే రష్యా కూడా

ఈ భూగోళంపైనే అతిపెద్ద దేశమైన రష్యా కూడా ఇదే విస్తరణవాదంలో ముందుకెళ్తోంది. ఉక్రెయిన్?ను తిరిగి ఆక్రమించుకోవాలని చూస్తున్న రష్యాను నిలువరించడానికి ఉక్రెయిన్?కు అమెరికా సహాయం చేస్తోంది. ఇక్కడా తన వ్యాపారం మాత్రం వదులుకోలేదు. ఉక్రెయిన్?, రష్యా మధ్య యుద్ధం మొదలై ఏళ్లు గడిచినా, ఎటూ తేలడం లేదు. లేదా అమెరికా తేలనివ్వడంలేదు.

### క్షిపణి పరీక్షల్లో ఉత్తర కొరియా

ఉత్తర కొరియా ఒక నియంత పాలనలో ఉంది. కిమ్ ఉన్ జాంగ్ అనబడే ఈ నియంత, కేవలం ఆయుధాల తయారీ, అణుబాంబుల తయారీ పైనే దృష్టి పెట్టి, తన ప్రజలను పట్టించుకోవడమే మానేశాడు. ఓ పక్క తిండిలేక మలమలమాడుతున్న ప్రజలను వదిలేసి, క్షిపణి పరీక్షలలో నిమగ్నమైఉంటాడు. అతడి చేతిలో అణ్వాయుధం, పిచ్చోడి చేతిలో రాయిలాంటిది. దానికి శత్రువైన దక్షిణ కొరియానే కాకుండా అమెరికా కూడా భయపడాల్సిన పరిస్థితి.

ఏ యుద్ధం ఎటువైపు దారితీస్తుందో తెలియని దేశాలు కొన్ని తప్పనిసరి పరిస్థితుల్లో తన సైనిక శక్తిని భారీగా పెంచుకోవాల్సివస్తోంది. అవసరం ఉన్నా, లేకపోయినా, అణుపాటవం కలిగిన దేశాలు తమ అణుబాంబులను ఇబ్బడిముబ్బడిగా పెంచుకుంటున్నట్లు అంతర్జాతీయ అణుఇంధన సంస్థ తెలిపింది. పాకిస్తాన్?కు తినడానికి తిండి లేకపోయినా, అణుబాంబులను మాత్రం బాగానే పోగేసింది. పహల్?గావ్? దుర్ఘటన తర్వాత భారత్? కూడా తన ఆయుధశక్తిని మరోసారి పరిశీలించుకుని, పెంచే దిశగా ఆలోచిస్తోంది. ఇందులో స్వావలంబన సాధించడం కూడా భారత్? లక్ష్యం. ఇలా భారత్?, దక్షిణ కొరియా, యూరప్?, తైవాన్?, అఫ్ఘనిస్తాన్? లాంటి దేశాలు తమ ప్రమేయం లేకుండానే యుద్ధంలోకి లాగబడుతున్నాయి.

### యుద్ధంలో మరణించేది మానవత్వమే

నిజానికి ఇవన్నీ కేవలం ఆధిపత్య ధోరణిని ప్రతిబింబించే చర్యలే. తామే గొప్ప అనే మిథ్యావాదాన్ని పట్టుకుని వేలాడుతూ, ప్రపంచాన్ని క్రమంగా యుద్ధం వైపు నెడుతున్నాయి ఈ దేశాలు. ఓ పక్క సరైన తిండి లేక అల్లాడుతున్న ఆఫ్రికా దేశాల ప్రజలు, యుద్ధక్షేత్రాల్లోని పిల్లలు రోజూ వేలాదిగా మరణిస్తుంటే, చోద్యం చూస్తున్న అగ్రదేశాలు యుద్ధాలకు మాత్రం సై అంటున్నాయి. ఏదేమైనా సాంకేతికంగా ఎంతో ఉన్నతిని సాధించిన మానవజాతి, మానవత్వంతో తన జాతి మనుగడకు, అభివృద్ధికి పాటుపడాల్సిన సమయంలో యుద్ధోన్మాదం వేపు అడుగులేయడం పెను విషాదం. ఈ యుద్ధంలో మరణించబోయేది ప్రజలు కాదు, మానవత్వం.

# పాఠశాల స్థాయిలోనే యోగాకు ప్రణాళిక రావాలి



న్యూఢిల్లీ,ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాఠశాలస్థాయి నుంచే యోగాను అలవాటు చేయాలన్న డిమాండ్ ఉంది. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పుడిప్పుడే దీనిని ఓ క్లాస్గా గుర్తించి అలవాటు చేస్తున్నారు. సరస్వతీ శిశుమందిర్ లాంటి వాటిలో ఇది తప్పనిసరిగా ఉంటోంది. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సి ఉంది. ఆట పాటలు, యోగాసనాలతో పిల్లల్లో మానసిక ఆరోగ్యం నింపేందుకు ముందుకు రావాల్సి ఉంది. క్రీడాంశాల్లో యోగగాను జోడించి అనేక ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. ప్రతి ఏటా విద్యాశాఖ ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలపై పట్టు సాధించేందుకు అవసరమైన వృత్తి నైపుణ్యాలను అందిస్తోంది. ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి మారిన పాఠ్యాంశాల ఆధారంగా బోధన తీరు మెరుగపడేలా చర్యలు తీసుకుంటుంది. ఎన్నో ఏళ్లుగా వ్యాయామ ఉపాధ్యా యులకు ఎలాంటి శిక్షణ తరగతులు లేవు. మారుతున్న కాలానుగుణంగా విద్యార్థుల ఆరోగ్యం, ఇతర అంశాలపై దృష్టిసారించలేక పోతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన విద్యాశాఖ వ్యాయామ ఉపాధ్యాయులకు నాలుగు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించింది. యోగా, ఆరోగ్యం, కరాటే, మానసిక అంశాలపై తర్ఫీదునిచ్చారు. విద్యార్థులకు ఆత్మస్థైర్యం పాఠాలు బోధించేలా చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు కరవయ్యాయి. ప్రార్థన చేసేందుకు స్థలం కొరత పీడిస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఏడాదిలో స్వాతంత్య, గణతంత్య వేడుకల సమయంలో తప్ప క్రీడా పోటీల ఊసేలేదు. ఆసక్తి ఉన్నా విద్యార్థుల్లో ప్రతిభ కనుమరుగవుతోంది. అప్పడప్పుడు మండల, జిల్లా స్థాయి పోటీలకు తప్ప రాష్ట్ర, దేశ స్థాయిలో గుర్తింపు కరవైంది. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలుగా దర్శనమిస్తున్నాయి. ఫలితంగా ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రాధాన్యం లేక నిరాశకు గురవుతున్నారు. ఇన్నాళ్లుగా ఈ అంశాలకు దూరమైన పిల్లలకు సంపూర్ణత చేకూర్చేందుకు ప్రణాళికలు సిద్దం చేశారు. మానసిక వికాసం, శరీర దారుఢ్యంతోపాటు మెదడు చురుకుదనంతో ఉండేలా సమగ్ర నిరంతర మూల్యాంకనం విధానంలో భాగంగా వ్యాయామ విద్యను తప్పనిసరిగా అమలు చేయాలని నిర్ణయించారు. యోగా, ఆత్మరక్షణ కోసం కరాటే, క్రీడలు, ఆర్యోగంతో సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తు ను చక్కదిద్దుకుంటారు. ఆటలతోపాటు వ్యక్తిగత ఆరోగ్య పాఠాలు బోధించాలి. క్రీడల్లో ఉత్తేజపూరితంగా తర్ఫీదు ఇచ్చేలా శిక్షణ ఇవ్వాలి.. ప్రతి రోజు వ్యాయామ, ఆరోగ్య విద్యను అమలు చేసేందుకు ప్రణాళికలు చేపట్టాలి. యోగాకు ప్రతి రోజు ఓ పీరియడ్ కేటాయించాలని సూచిస్తున్నారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రోజువారీగా నిర్ణయించిన ప్రణాళికను అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలి. క్రీడా మైదానాలను సిద్ధం చేయాలని, బడ్జెట్లో నిధులు కేటాయించాలన్న డిమాండ్లు ఉన్నాయి. ఇతర దేశాల్లో బాల్య దశలోనే ఆరోగ్యం, మానసిక ఉల్లాసాన్ని అందిస్తున్నారు. మన దగ్గర ఆటలాడు కోవాలనే ఆసక్తి ఉన్నా ఆట స్థలం కరువే...ప్రతిభ ఉన్నా శిక్షకుడి సేవలు దూరమే...ఎలాంటి శిక్షణ లేకున్నా ఏకలవ్యులా పలు పోటీల్లో విద్యార్థులు సత్తాచాటుతున్నారు. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ...మరికొన్నిటికి పోస్టుల మంజూరు లేదు...విద్యార్థుల్లో మానసిక పరిపక్వత లోపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు ఆందోళన కల్గిస్తున్నాయి. క్రీడా మైదానాలు లేని చోట సమీపంలో అందుబాటు లో ఉన్న స్థలాలను ఎంపిక చేసుకుని తీసుకోవాలి. సగానికిపైగా ఖాళీలు ఉండటంతో వీటిని భర్తీ చేయాలి. క్రీడాకారుల ప్రయోజనం కోసం ఆట వస్తువులు, ఇతర వసతులు కోసం నిధులను కేటాయించాలి. విద్యాకమిటీ సభ్యులను భాగస్వాములను చేసి ప్రజా విరాళాలతో ముందుకుసాగేలా ప్రతిపాదనలు తయారు చేసుకోవాలి. ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ విద్య అమలు చేస్తున్నప్పటికీ ప్రాథమికస్థాయిలో లేకపోవడం అన్యాయమే. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను పకడ్బందీగా అమలు చేస్తుండగా ప్రైవేటు పాఠశాలల పరిస్థితి ఏంటనేది ప్రశ్నార్థకమే. పలు పాఠశాలలకు క్రీడా వసతులు లేవు. పాఠశాలల గుర్తింపునకు ముందు కనీస వసతులు ఉంటేనే అనుమతి పత్రం ఇవ్వాలి. నిబంధనలు పాటించకుండానే అనుమతులు ఇవ్వడంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రార్థన చేసుకునేందుకూ స్థలం లేకపోవడం గమనార్హం. ప్రైవేటు పాఠశాలల్లో కూడా వ్యాయమ విద్య పక్కాగా అమలు చేస్తే క్రీడా వెలుగులు అందుతాయి.

## సంక్షోభంలో వ్యవసాయ రంగం

ఏలూరు,దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిందని కౌలు రైతు సంఘ నేతలు అన్నారు. బడా కంపెనీలకు లాభం చేకూర్చేందుకు వ్యవసాయ భూములు లాక్కుని రైతులను నట్టేట ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2011 కౌలు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు, సామాజిక భద్రత పథకాలు అమలు చేయాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని రక్షించుకునేందుకు రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఉపాధి హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో భూతాపం పెరిగిపోయి వాతావరణ సమతుల్యం దెబ్బతిన్నదన్నారు. వ్యవసాయరంగంపై అధ్యయనం చేసేందుకు 52 కమిషన్లు వేశారని, ఒక్క కమిటీ సిఫారసు కూడా అమలు చేయలేదని తెలిపారు.

## మత్తడివాగును ఆధునీకరించాలి

ఆదిలాబాద్,జిల్లాలోని తాంసి మండలం వడ్డాడి సమీపంలో నిర్మించిన మత్తడివాగు ప్రాజెక్టు కుడికాలువ నిర్మాణంతో 1200 ఎకరాలకు సాగునీరు అందనుంది. దీనిని పూర్తిస్తాయిలోకి అందుబాటులోకి తీసుకుని వస్తే రైతులకు మేలు జరుగనుంది. జిల్లాలోని తాంసి, ఆదిలాబాద్, జైనథ్ మండలాల రైతుల భూములకు సాగునీరు అందించేందుకు తాంసి మండలం వడ్డాడిలో 2004లో మత్తడివాగు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2008 ఆగస్టులో ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యాయి. ఈ కాలువ ద్వారా వడ్డాడి, కప్పర్ల, బండలనాగాపూర్, జామిడి, చాందా-టి. సిర్సన్న, భోరజ్, సావర్గాం, తరోడ, మల్లాపూర్ భీంసరి, జందాపూర్ గ్రామాల్లోని 8500 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంగా పనులు చేపట్టారు. ప్రాజెక్టు కుడికాలువ నిర్మాణంతో 1200 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. రైతులు పంటలు సాగుచేసే ప్రతి ఎకరానికి సాగునీరు అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. ప్రాజెక్టుల ఆధునీకీకరణతో ఆయకట్టు భూములు సస్యశ్యామలంగా మారను న్నాయని రైతులు అంటున్నారు. రైతులు రెండు పంటలు సాగుచేసుకునే అవకాశాలుండడంతో ప్రభుత్వం ఈ కాలువ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.ఈ కాలువ నిర్మాణంతో తాంసి మండలం హస్నాపూర్, పొన్నారి, తలమడుగు మండలం ఖోడద్ గ్రామాలకు చెందిన రైతులకు ప్రయోజనం చేకూరనుంది.

## అస్తవ్యస్థంగా డ్రైనేజీ వ్యవస్థ

వరంగల్, అసంపూర్తి డ్రైనేజీలు, నివాసాల మధ్య ఖాళీ స్థలాల్లో మురుగు గుంతలు అభివృద్ధిని వెక్కిరిస్తుంటాయి. ఏటా కోట్ల నిధులు ఖర్చుచేస్తున్నా ఏ కాలనీకి మురుగు నుంచి విముక్తి దక్కడంలేదు. దశాబ్దాల కాలంగా మున్సిపల్ పట్టణాలకు డ్రైనేజీలకు వెచ్చిస్తున్న నిధులు నిష్ఫలం అవుతున్నాయి. నిధులు ఖర్చు అవుతున్నా మురుగు నీటికి పరిష్కారం లభించడం లేదు. ఇలా పెద్ద నగరాల్లో సైతం డ్రైనేజీ అవ్యవస్థను చూస్తే ఈ అనుమానాలు కలగకమానవు. దశాబ్ద కాలంలో సుమారుగా కోట్ల వరకు వ్యయం చేసి ఉంటారని అంచనా. ఏటా బల్దియాకు విడుదలయ్యే నిధుల్లో మొదటి ప్రాథమ్యంగా డ్రైనేజీలకే కేటాయిస్తుంటారు. ఇన్ని నిధులు కేటాయించినా ప్రణాళిక లేని నిర్మాణాలతో నిధులు నిష్ప్రయోజనంగా మారుతున్నాయి. కాలువల నిర్మాణం చేపట్టే సమయంలో నిర్దేశిత ప్రమాణాలు పాటించక పోవడం, నాణ్యతకు తిలోదకాలివ్వడంతో మురుగు నీటి పారుదల వ్యవస్థ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. పాత కాలువల స్థానంలో కొత్తవి వేస్తున్నా పైపులు వేయకుండా మళ్లీ ఓపెన్ డ్రైనేజీ కొనసాగిస్తున్నారు. దీంతో మళ్లీ చెత్తాచెదారం నిండడం మినహా ప్రయోజనం ఉండదు. ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం, ప్రణాళిక, ప్రణాళికేతర, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక పద్దుల కింద వచ్చిన నిధులతో వీటి నిర్మాణాలు చేపట్టారు. ఈ ఒక్క ఏడాదిలోనే పెద్ద మొత్తంలో ఖర్చు చేశారు. అంతకుముందు వివిధ పథకాల్లో వచ్చిన నిధులు ఈ పనులకే వెచ్చించారు. ఇళ్ల నిర్మాణ అనుమతుల్లో బెటర్మెంట్, డెవలప్మెంట్ పేరిట రుసుములు వసూలు చేస్తారు. ఇందుకు తగ్గట్లుగానే మురుగు కాలువలు, రహదారులు, తాగు నీటి సరఫరా వ్యవస్థలను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. లేఅవుట్ లేకుండా రోజుకో కాలనీ పుట్టుకొస్తున్న తరుణంలో భగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ పెద్ద సవాలుగా మారింది.

# 'నా ముందు కూర్చోవడానికి ఆయనకు నామోషీ'




వరంగల్: కాంగ్రెస్ సీనియర్ నేతలపై కొండా మురళి వివాదాస్పద వ్యాఖ్యలు ఆ పార్టీలో ఒకవైపు ప్రకంపనలు సృష్టిస్తుంటే, మంత్రి కొండా సురేఖ సైతం అదే తరహాలో మాట్లాడారు. కడియం శ్రీహరి నల్లికుట్ల మనిషని, సీఎం రేవంత్ వద్దకు, పొంగులేటి వద్దకు వెళ్లా తన మీద ఉన్నది లేనిది చెబుతున్నారంటూ విమర్శలు చేశారు. మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా కొండా సురేఖ మాట్లాడుతూ.. 'నేను మంత్రిగా ఉంటే నా ముందు కూర్చోవడానికి నామోషీగా ఫీల్ అవుతున్నారు .కడియం శ్రీహరి. అందుకే నా మంత్రి పదవి పోతుందంటూ తప్పుడు ప్రచారం చేపిస్తున్నాడు. సీఎం దగ్గరకు, పొంగులేటి వద్దకు వెళ్లి నా మీద ఉన్నది లేనిది చెబుతున్నాడు. తెలుగుదేశంలో నడిపించుకున్నట్లు ఇక్కడ కూడా నడిపించాలని అనుకుంటున్నాడు. నా అదృష్టం ఉంది నేను మంత్రి అయ్యాను. ఆయనకు అదృష్టం ఉన్నప్పుడు ఆయన కూడా మంత్రి అయ్యాడు. నన్ను దిగిపోవాలని అనుకుంటే ఎలా?, నా కూతురికి అదృష్టం లేదు ఎమ్మెల్యే కాలేదు. కడియం కూతురికి అదృష్టం ఉంది ఎంపీ అయ్యింది. నేను ఆమె ఎంపీ పదవి తీయాలని అంటున్నానా?, అని కొండా సురేఖ ప్రశ్నించారు.

### భద్రకాళీ టెంపుల్ ఎవరి సొత్తు కాదు..

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయని రాజేందర్‌రెడ్డికి సురేఖ కౌంటర్ ఇచ్చారు. కొందరు భద్రకాళీ టెంపుల్ తమ సొత్తు అనుకుంటున్నారని, అది ఎవరి సొత్తు కాదనే విషయం తెలుసుకోవాలన్నారు. రాజేందర్‌రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడటం సరికాదు. ఆయన అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. ఆగమశాస్త్ర ప్రకారం భద్రకాళి అమ్మవారికి బోనం సమర్పించాలని నిర్ణయించుకున్నాం. అక్కడ యాటలు కోస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అమ్మవారు శాఖాహారీ అని అందరికీ తెలుసు. అక్కడ ఏళ్లుగా పనిచేస్తున్న పూజార్ల అభిప్రాయం తీసుకున్నాం. బల్కంపేట దేవాలయం నుంచి బోనం తీసుకువెళ్లి భద్రకాళి అమ్మవారికి సమర్పిస్తాం' అని కొండా సురేఖ తెలిపారు.

### కేంద్రానికి వివక్ష తగదు

గోదావరి పుష్కరాల విషయంలో రెండు రాష్ట్రాలను కేంద్రం ఒకేలా సమానంగా చూడాలన్నారు కొండా సురేఖ. పుష్కరాలకు రూ. 200 కోట్లు ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాశామని, గోదావరి పుష్కరాలు ఏపీ కంటే తెలంగాణలోనే ఎక్కువగా జరుగుతాయన్నారు. భద్రాచలం రాముని పాదాల నుంచే గోదావరి ప్రవహిస్తుందని, ఇక్కడే గోదావరి పుష్కరాలు ఘనంగా జరుగుతాయన్నారు. తెలంగాణ వివక్ష వద్దు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చొరవ చూపాలి.తెలంగాణకు పుష్కరాల కోసం నిధులు ఇప్పించాలి. లేదంటే వారు చేతకాని మంత్రులుగా మిగిలిపోతారు' అని ఆమె స్పష్టం చేశారు.

# కాంగ్రెస్-శశిథరూర్ విభేదాల్లో ట్విస్ట్



తిరువనంతపురం: కాంగ్రెస్ వర్సెస్ ఆ పార్టీ కేరళ ఎంపీ శశి థరూర్ మధ్య విభేదాలు తారా స్థాయికి చేరుకున్నాయి. అందుకు నీలంబూర్ బై పోల్ ఎలక్షన్ ప్రచారం వేదికగా మారింది. మలయాళ సినీ ప్రముఖుడు ఆర్యదన్ షౌకత్ నీలంబూర్ బై ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున పోటీ చేశారు. ఆ ఎన్నిక కోసం కేరళ కాంగ్రెస్ యూనిట్ స్టార్ క్యాంపెయినర్ జాబితాను విడుదల చేసింది. ఆ జాబితాలో ఎంపీ శశిథరూర్ పేరు సైతం ఉందని కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్ చెబుతున్నారు.కానీ స్టార్ క్యాంపెయినర్ జాబితా గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని ఎంపీ శశిథరూర్ చెప్పడం విశేషం. పార్టీ నుంచి నాకు ఎలాంటి ఆహ్వానం అందలేదు. ఎవరూ అడిగింది లేదు. ఎన్నికల ప్రచారం, స్టార్ క్యాంపెయినర్ జాబితా గురించి నాకు ఫోన్ చేసింది లేదు. అయినప్పటికీ, ఆర్యధన్ షౌకత్ తరుపున పార్టీ నిర్వహించిన ఎన్నికల ప్రచార సమయంలో ఎక్కువ భాగం విదేశాలలో అధికారిక దౌత్య పర్యటనలో ఉన్నాను' అని చెప్పారు. అయితే, శశిథరూర్ పై వ్యాఖ్యలు చేసిన మరుసటి రోజే సన్నీ జోసెఫ్ ఘాటుగా స్పందించారు. 'నీలంబూర్ ఉప ఎన్నికలో భాగంగా ఆర్యదన్ షౌకత్ తరుపున ప్రచారం చేసేందుకు స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేశాం. ఆ జాబితాను ఎన్నికల కమిషన్‌కు సమర్పించాం. శశిథరూర్ ఆయన ఎక్కడుంటారో ఎవరికి తెలియదు. ఎక్కువ శాతం విదేశాల్లో తిరుగుతుంటారు. లేదంటే ఢిల్లీలో ఉంటారు. కేరళ ఎప్పుడు వస్తారో తెలియదు. ఇంతకంటే నేను ఎక్కువ ఏం చెప్పలేనని ముగించారు. గురువారం శశిథరూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి తనకు మధ్య విభేదాలు ఉన్నాయన్న విషయాన్ని అంగీకరించారు. ఆ విభేదాలేంటి? అనే అంశాన్ని దాట వేశారు.పహల్గాం ఉగ్రదాడి అనంతరం సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్‌కు భారత్ బుద్ధి చెప్పే ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా ప్రపంచ దేశాల ఎదుట పాక్‌ను దోషిగా నిలబెట్టేలా కేంద్రం అఖిలపక్ష బృందాన్ని ఏర్పాటు చేసింది. అందులో అనూహ్యంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్‌కు స్థానం కల్పించింది. నాటి నుంచి కాంగ్రెస్-ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ మధ్య విభేదాలు నెలకొన్నాయి. ముఖ్యంగా కేంద్రం ఏర్పాటు చేసిన అఖిలపక్ష బృందం విదేశీ పర్యటన సమయంలో శశిథరూర్ ప్రధాని మోదీని ఆకాశానికెత్తారు. మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం సర్జికల్ స్ట్రయిక్స్ జరిపిందంటూ ప్రశంసలు కురిపించారు. శశిథరూర్ చేసిన ఆ వ్యాఖ్యలే కాంగ్రెస్ అధిష్టానానికి మింగుడు పడడం లేదు. అంతర్గతంగా శశిథరూర్‌ను తీరును పార్టీ పెద్దల ఎదుట తప్పుబట్టినట్లు సమాచారం. తాజాగా, కేరళలో జరిగిన ఉప ఎన్నికకు శశిథరూర్‌కు ఎటువంటి ఆహ్వానం అందకపోవడం గమనార్హం.

# పోలవరానికే ఎసరొచ్చేలా కవిత పెద్ద డిమాండ్!



హైదరాబాద్,ఏపీలో పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ కి కూటమి ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. ఇదంతా కేవలం గోదావరి నుంచి దిగువకు ప్రతీ ఏటా వచ్చే వరద నీరు సముద్రంలో కలసిపోతూండడంతో దానిని దారి మళ్ళించి రాయలసీమతో సహా ఆరు జిల్లాలకు నీరు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిపాదించింది.ఏకంగా 81 వేల కోట్ల రూపాయలతో బనకచర్ల ప్రాజెక్ట్ ని రూపొందించాలని అనుకుంటోంది. అయితే ఇంకా ప్రతిపాదన దశలో ఉండగానే తెలంగాణా నుంచి బనకచర్లకు తీవ్ర స్థాయిలో అభ్యంతరాలు వెల్లువెలుతున్నాయి. తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి హుటాహుటీన ఢిల్లీకి వెళ్ళి కేంద్ర జలవనరుల మంత్రిని కలసి బనకచర్లకు అనుమతులు ఇవ్వద్దని కోరారు.ఈ రచ్చ ఇలా ఉండగానే హైదరాబాద్ లోని సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణా జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబిల్ సమావేశంలో బీఆర్ ఎస్ ఎమ్మెల్యే కవిత మాట్లాడుతూ పోలవరానికే ఎసరు తెచ్చేలా అతి పెద్ద డిమాండ్ ని చేశారు. పోలవరం ప్రాజెక్ట్ ని విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్ట్ గా ప్రకటించారని ఆ తరువాత 2014 లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం మొదటి మంత్రివర్గ సమావేశంలోనే ఒక ఆర్డినెన్స్ ద్వారా తెలంగాణాకు చెందిన ఏడు మండలాలను అన్యాయంగా ఏపీకి అప్పగించిందని కవిత ఆరోపించారు.అంతే కాకుండా 460 మెగావాట్ల లోయర్ సీలేర్ పవర్ ప్రాజెక్టుని కూడా అప్పగించారని ఆమె విమర్శించారు. దీని మీద బీఆర్ ఎస్ పార్లమెంట్ లో గట్టిగా నిలదీసినా కూడా కేంద్రం పట్టించుకోలేదని ఆమె నిందించారు. అంతే కాదు కేసీఆర్ బంద్ కి పిలుపు ఇచ్చిన కూడా కేంద్రం అసలు ఏ మాత్రం స్పందించలేదని ఆమె మండిపడ్డారు.ఇక పోలవరం ప్రాజెక్ట్ సామర్థ్యాన్ని ఏకంగా 36 లక్షల క్యూసెక్కుల నుంచి 50 లక్షల క్యూసెక్కుల దాకా పెంచుకుంటూ పోయారని దాని వల్ల తెలంగాణాలోని పలు మండలాలు ముంపునకు గురు అవుతున్నాయని కవిత ఆరోపించారు. ఈ నేపథ్యంలో మానవతా దృక్పధంతో కేంద్రం జోక్యం చేసుకుని తెలంగాణా సమస్యకు పరిష్కారం చూపించాలని ఆమె కోరారు.తెలంగాణాకు చెందిన పురుషోత్తమ పట్నం, గుండాల, ఏటపాక, కన్నాయిగూడెం, పిచుకలపాడు గ్రామ పంచాయ తీలను వెనక్కి ఇవ్వాలని కవిత కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 25న ప్రగతి అజెండా పేరుతో నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న సమావేశంలోనే ఆ అయిదు మండలాలను తెలంగాణాకు తిరిగి ఇస్తున్నట్లుగా ప్రధాని మోడీ ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు.ఒక విధంగా ఇది పోలవరానికే ఎసరు పెట్టే డిమాండ్ గా ఉందని అంటున్నారు. కవిత కోరిక ఆ అయిదు గ్రామ పంచాయతీలు పోలవరం ప్రాజెక్టుకు ఎంతో కీలకమైనవిగా చెబుతున్నారు. పోలవరం విషయం తీసుకుంటే గత పదకొండేళ్ళుగా నత్తనడకగా సాగుతూ వస్తోంది. దాని ఎత్తుని ఒక వైపు తగ్గిస్తున్నారని ప్రచారం ఉంది. అలాంటి సమయంలో మరికొన్ని సాంకేతిక పరమైన చిక్కులు ఉన్నాయి. నిధుల సమస్య ఎటూ ఉంది.ఈ క్రమంలో పోలవరం ప్రాజెక్ట్ విషయంలో తెలంగాణా అభ్యంతరాలు ఏమీ లేవు అంతా సర్దుకుంది అనుకుంటున నేపథ్యంలో కవిత ఈ కొత్త డిమాండ్ ని పెట్టారు. ఈ డిమాండ్ ని ఇపుడు తెలంగాణాలోని మిగిలిన పార్టీలు పట్టుకుంటే బనకచర్ల సంగతి పక్కన పెడితే పోలవరానికే ఎసరు వస్తుందా అన్న చర్చ సాగుతోంది.

# ఎన్నికేసులు పెట్టినా మమ్మల్ని ఆపలేరు..



అమరావతి,కేసులు పెట్టి మమ్మల్ని అడ్డుకోవాలని చూస్తున్నారు.. మీరు ఎన్నికేసులు పెట్టినా మమ్మల్ని ఆపలేరు అన్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి మాజీ మంత్రి విడదల రజిని.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. పల్నాడు జిల్లా పర్యటనపై మీడియాతో మాట్లాడిన ఆమె.. సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాళ్లలో జగన్ పర్యటనను అడ్డుకునేందుకు ప్రయత్నించి కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు.. రోజురోజుకూ వైఎస్ జగన్‌కు పెరుగుతున్న ఆదరణ, కూటమి పాలనపై ప్రజల్లో వ్యక్తమవుతున్న ఆగ్రహంను చూసి భయంతో రాజకీయంగా ఆయన ఉనికినే లేకుండా చేయాలని చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. సీఎం స్థానంలో ఉన్న చంద్రబాబు ఏకంగా జగన్‌ను భూస్థాపితం చేస్తానంటూ మాట్లాడారు.. ఆయన పార్టీలోని మరో నేత బుచ్చయ్యచౌదరి విచక్షణ మరిచి వైఎస్ జగన్‌కు హాని కలిగిస్తామనే రీతిలో దారుణమైన వ్యాఖ్యలు చేశారని ఫైర్ అయ్యారు..అయితే, ఇవన్నీ చూస్తుంటే టీడీపీ తెర వెనుక ఏదో కుట్ర చేస్తోందనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు రజిని.. జగన్ సత్తెనపల్లి పర్యటనలో ఎన్నోఆంక్షల ఉన్నప్పటికీ ప్రజలు పెద్దఎత్తున వచ్చి విజయవంతం చేశారు.. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే పోలీసుల వేదింపులు తట్టుకోలేక నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు.. ప్రజలను అడ్డుకునేందుకు పోలీసు యంత్రాంగం పెద్ద ఎత్తున ప్రయత్నించింది.. జగన్ పర్యటనలో ఇద్దరు చనిపోయినా పట్టించుకోలేదని టీడీపీ వారు గగ్గోలు పెడుతున్నారు.. మరి గోదావరి పుష్కరాల్లో చంద్రబాబు ప్రచార యావకు 29 మంది చనిపోయారు.. కందుకూరులో 8 మంది, గుంటూరులో ఉయ్యూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గురు మహిళలు చనిపోతే పట్టించుకోలేదని దుయ్యబట్టారు.. జగన్ ను భుస్తాపితం చెయ్యాలి అని చంద్రబాబు అంటున్నారు.. దీని వెనుక పెద్ద కుట్ర ఉంది.. జగన్ ను లేకుండా చెయ్యాలని చూస్తున్నారని అనుమానాలు వ్యక్తం చేశారు.. కేసులు పెట్టి మమ్మల్ని అడ్డుకోవాలని చూస్తున్నారు.. మీరు ఎన్నికేసులు పెట్టినా మమ్మల్ని ఆపలేరు అని స్పష్టం చేశారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి మాజీ మంత్రి విడదల రజిని..

# వైసిపి దాష్టీకం తట్టుకోలేకే కూటమికి పట్టం



అమరావతి,వైసీపీ చేసిన దాష్టీకం తట్టుకోలేక జనం గత ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారని, అయినా దాష్టీకం ప్రదర్శిస్తూనే ఉన్నారని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు అన్నారు. గత ఏడాది నాటికి రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. రూ.5 లక్షల కోట్ల అప్పులతో, వ్యవస్థల దోపిడీతో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని మండిపడ్డారు. క్లిష్ట పరిస్థితుల్లో ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తోందని నాగబాబు అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాజా పరిణామాలపై ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు స్పందించారు. 'రుణ భారంతో అప్పుజెప్పిన రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అభివృద్ధి బాటలో నడిపిస్తోంది. స్వార్థ ప్రయోజనాలకై ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీ చేసిన దాష్టీకం తట్టుకోలేక జనం గట్టిగా బుద్ధి చెప్పారు. అయినా దాష్టీకం ప్రదర్శిస్తూనే ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి హంతకులకు వంత పాడడం, పోలీస్ వ్యవస్థను బెదిరించడం దేనికి నిదర్శనం. సమస్యలు, సూచనలు ప్రభుత్వం దృష్టికి తీసుకురండి.. ప్రతిస్పందించే యంత్రాంగం అందుబాటులో ఉందని నాగబాబు అన్నారు.

# కడప మేయర్ వర్సెస్ కమిషనర్..




కడప:కడపలో మేయర్ సురేష్ బాబు వర్సెస్ కమిషనర్‌గా మారిపోయింది వ్యవహారం.. కడప మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం ఉత్కంఠభరితంగా సాగింది..ఉదయం నుంచి ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠత అక్కడ నెలకొంది%ా% మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి కల్పించాలని సజావుగా నిర్వహణకు ఆదేశాలు ఇవ్వాలంటూ కడప మేయర్ సురేష్ బాబు హైకోర్టును ఆశ్రయించారు.. హైకోర్టు ఆదేశాల మేరకు కార్పొరేషన్ వద్ద భారీ పోలీసు బందో బస్తును ఏర్పాటు చేశారు. అయితే, ఎమ్మెల్యే మాధవి తన అనుచరులతో కలిసి ఆమె కార్యాలయం వద్ద నుంచి కడప కార్పొరేషన్ వద్దు వరకు ర్యాలీగా వచ్చారు. కడప కార్పొరేషన్ వద్ద పోలీసులు టిడిపి కార్యకర్తలను అడ్డుకొని ఎమ్మెల్యేని కార్పొరేటర్లు మాత్రమే మున్సిపల్ కార్యాలయంలోకి అనుమతిచ్చారు మున్సిపల్ సమావేశ మందిరంలో వేదికపై ఎమ్మెల్యేకి అధికారులు కుర్చీలు వేశారు. ఎమ్మెల్యే తన ఖర్చులు కూర్చొని సమావేశ నిర్వహణ కోసం ఎదురు చూశారు%ా% అయితే మేయర్ సురేష్ బాబు తమ కార్పొరేటర్లతో ఆయన కార్యాలయంలో సమావేశం అయ్యారు.. కాన్ఫరెన్స్ హాల్ తాళాలు తెరవాలంటూ మేయర్ తో పాటు కార్పొరేటర్లు పట్టుబట్టారు.. అధికారులు తాళాలు తెరవకపోవడంతో కాన్ఫరెన్స్ హాలు బయట సమావేశం నిర్వహించారు.మున్సిపల్ సర్వసభ్య సమావేశం మీటింగ్ హాల్లో నిర్వహించడానికి మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేశారు.. అక్కడ కడప ఎమ్మెల్యే మాధవి తో పాటు టిడిపికి చెందిన 8 మంది కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు హాజరయ్యారు. గత పది రోజులుగా మీటింగ్ హాల్ తాళాలు తెరవాలని మేరు సురేష్ బాబు కమిషన్ కోరుతూ వచ్చారు. అయితే తాళాలు తెరవకపోవడంతో మున్సిపల్ సమావేశాన్ని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించాలని ఆయన కమిషనర్ ను కోరారు. మున్సిపల్ అధికారులు మీటింగ్ హాల్లో ఏర్పాటు చేశామని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేయాలంటే ఇప్పుడు వీలు కాదంటూ చేతులు ఎత్తేశారు.. దీంతో, ఆగ్రహించిన మేయర్ సురేష్ బాబు.. వైసీపీ కార్పొరేటర్లతో కలిసి కాన్ఫరెన్స్ హాల్ బయట జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. అయితే, ఈ సమావేశానికి మున్సిపల్ కమిషనర్ తో పాటు అధికారులు డుమ్మా కొట్టారు.. మేయర్ సురేష్ బాబు మీడియా సమక్షంలో మున్సిపల్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.. అజెండాలోని 28 అంశాలను కార్పొరేటర్లు ఏకగ్రీవంగా తీర్మానించారు ఎమ్మెల్యే మాధవి మాత్రం మీటింగ్ హాల్‌లో ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు వేచి చూసి ఆ తరువాత అక్కడి నుండి తన కార్పొరేటర్లతో కలిసి వెళ్లిపోయారు%ా% మేయర్ నిర్వహించిన సమావేశానికి మున్సిపల్ అధికారులు ఎవరూ రాకపోవడంతో ఈ సమావేశానికి చట్టబద్ధత ఉంటుందా? లేదా? అనేది సంశయంగా మారిందిమున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశాన్ని మూడు నెలలకు ఒకసారి నిర్వహించాల్సి ఉంటుంది.. అయితే ఈ నెల 22 కి ఆరు నెలల గడువు పూర్తి కావస్తు ఉండడంతో ఈరోజు జరిగిన సమావేశాన్ని

# మాటల్లేవ్,మాట్లాడుకోవడాల్లేవ్.. అమెరికాపై ఇరాన్ సంచలన ప్రకటన!



టెహ్రాన్:ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం ప్రతిరోజూ కొత్త మలుపులు తిరుగుతోంది. రెండు దేశాల మధ్య వివాదం ఎనిమిదవ రోజుకు చేరుకుంది.రెండు దేశాలు ఒకదానిపై ఒకటి భీకరంగా దాడి చేసుకుంటూనే ఉన్నాయి.ఇజ్రాయెల్,ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం ప్రతిరోజూ కొత్త మలుపులు తిరుగుతోంది.రెండు దేశాల మధ్య వివాదం ఎనిమిదవ రోజుకు చే రుకుంది. రెండు దేశాలు ఒకదానిపై ఒకటి భీకరంగా దాడి చేసుకుంటూనే ఉన్నాయి. దాడుల స్థాయి ప్రతిరోజూ తీవ్రస్థాయిలో పెరుగుతోంది.ఈ క్రమంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ సంచలన కామెంట్స్ చేశారు. అమెరికాతో ఎలాంటి అణు ఒప్పంద చర్చలు జరిపేది లేదని ఆయన తేల్చి చెప్పారు.

### ఇజ్రాయెల్ దాడుల్లో అమెరికా హస్తం

అణు ఒప్పందంపై ఇరాన్ చర్చలకు రాని పక్షంలో రెండు వారాల్లోగా దాడులపై నిర్ణయం తీసుకుంటానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే దీనిపై అబ్బాస్ అరాఘ్చీ మాట్లాడుతూ.. అణు ఒప్పందానికి సంబంధించి అమెరికా చర్చలకు రావాలని పేర్కొంది. అయితే, మేం వాటిని తిరస్కరిస్తున్నామని తేల్చి చెప్పారు. ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భట్టి చూస్తే ఇజ్రాయెల్ దాడుల్లో అమెరికా హస్తం ఉందని స్పష్టమవుతోందన్నారు. తాము ఆత్మరక్షణ కోసం పోరాడుతున్నామని ఆయన చెప్పుకొచ్చారు. ఈ ఉద్రిక్తతలను తగ్గించాలని ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పలువురు నేతలు పిలుపునిచ్చారన్నారు. ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నంత కాలం ఇరాన్ ఎవరితోనూ మాట్లాడటానికి సిద్ధంగా లేదని అన్నారు.ఇదిలావుంటే ఇరాన్‌తో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని ఎప్పటి నుంచో ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు పలుమార్లు ఆ దేశానికి ఆయన హెచ్చరికలు కూడా జారీ చేశారు. ఇదే టైమ్ లో ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో అణు స్థావరాల లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించింది. పరస్పర దాడులతో పశ్చిమాసియా రణరంగంగా మారింది. ఈ క్రమంలో ఇరాన్‌పై సైనిక చర్యకు అమెరికా సిద్ధమవుతున్నట్లు ఇటీవల వార్తలు వెలువడ్డాయి. దీనిపై వైట్‌హౌస్ స్పందిస్తూ.. ట్రంప్ ఈ విషయంలో రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటారని పేర్కొంది. టెహ్రాన్‌తో దౌత్యపరమైన పరిష్కారానికే అధ్యక్షుడు సిద్ధంగా ఉన్నారని తెలిపింది.

# కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరాం




హైదరాబాద్,మాజీ ఎమ్మెల్సీ, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరామని, డీసీసీ పరిశీలకుడి నుంచి నివేదిక వచ్చాక స్పందిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. కొండా మురళి పరకాల సీటుపై రేవూరి ప్రకాశ్ రెడ్డిపై ఘాటు వ్ఆయఖ్యలు చేశారు. ఇకపోతే సంబంధం లేని పంచాయతీ ఎన్నికలపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడటం సరికాదని ఆయనకు సూచించినట్టు తెలిపారు. న్యాయస్థానంలో ఉన్న అంశంపై పొంగులేటి మాట్లాడటంపై తాను అభ్యంతరం వ్యక్తం చేసినట్టు వివరించారు. పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకు మాట్లాడిన మాటలే తప్ప వేరే ఉద్దేశం కాదని పొంగులేటి చెప్పినట్లు వివరించారు. న్యాయస్థానం తీర్పు తర్వాతనే పంచాయతీ ఎన్నికలు ఉంటాయని పీసీసీ అధ్యక్షుడు స్పష్టం చేశారు. మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా తమ పరిధిలో లేని అంశాలను మాట్లాడవద్దని సూచించారు. ఇతరుల శాఖల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేశారు. విధానపరమైన అంశాల విషయంలో పార్టీపరంగా చర్చించి, మంత్రి మండలిలో నిర్ణయం తీసుకున్న అంశాలపై మాట్లాడితే ఎలాంటి అభ్యంతరం ఉండదని వివరించారు. అలా కాకుండా అంతర్గతంగా మాట్లాడుకున్న అంశాలను మీడియాతో మాట్లాడవద్దని మాత్రమే తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో తానే అభ్యర్థిని అని అజహరుద్దీన్ మాట్లాడటంలో తప్పు లేదన్న మహేశ్‌కుమార్‌గౌడ్.. గతంలో పోటీ చేసినందున తిరిగి తననే పోటీలో నిలుపుతారన్న భావనతో చెప్పి ఉంటారని అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలన్న కృతనిశ్చయంతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు వివరించారు.

Printed, Published & Owned by MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, H.No: 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Dist: Nalgonda, State Telangana. Pin: 508001, Published From SPOORTHI PUBLICATIONS, H.No: 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Dist: Nalgonda, State Telangana. Pin: 508001 Editor: MEDE SHANTHI KUMAR.